


# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 166 | వెల : 4 | శనివారం 31 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## కాళేశ్వరంపై
# మరోమారు కుట్రలు



● ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ ● కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం ● కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ ● ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం ● పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

/హైదరాబాద్,మే 30: కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు
# గట్టిగా బుద్ధి చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన



శ్రీనగర్,మే 30: పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత సరిహద్దు భద్రతా దళాలపై దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భార త వివరాలు 2లో



## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

/హైదరాబాద్,మే 30: రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



/గజ్వేల్,మే 30: కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోప ణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచార ణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట వరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ వివరాలు 2లో

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

☛ ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా ☛ పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా ☛ రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన ☛ పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం ☛ కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు ☛ మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,మే 30: భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరాలు 2లో

## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల
# కోట్ల పెట్టుబడులు

- ☛ లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- ☛ కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- ☛ తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




/హైదరాబాద్,మే 30: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను వివరాలు 2లో



వివరాలు 2లో

## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

## ఏసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



వివరాలు 2లో

## ఆ దయ్యాలు ఎవరో
# కవితే చెప్పాలి

- ☛ ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- ☛ బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- ☛ మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



/హైదరాబాద్,మే 30: బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,మే 30:** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు-ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

## - సుప్రీం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,మే 30:** నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విష యంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదన ను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**/హైదరాబాద్,మే 30:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షిం చారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపిం చిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

## - 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

**/హైదరాబాద్,మే 30:** హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కష్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కష్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కష్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**/హైదరాబాద్,మే 30:** ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ము కున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశంపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచరించారు. ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రా లు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్‌ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు-సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## ● పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



**/పాట్నా,మే 30:** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డ్‌లు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ అలుగు వర్షిని ఐఏఎస్ వెంటనే సస్పెండ్ వడ్లూరు శ్రీనివాస్ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు



**30 మే న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్ చేయాలి** దళిత బహుజన బిడ్డలను చిన్నచూపు చూస్తూ తను ఆడియో మాట్లాడిన తీరు బాధాకరం భవిష్యత్తు పిల్లలకు మంచి చదువును ఇవ్వలని ప్రభుత్వాలు పేద బిడ్డల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి విద్యను నేర్పిస్తూ ప్రపంచ స్థాయికి తీసుకుపోయిన సందర్భాలు గురుకుల పాఠశాల గత సేకరేటర్లకు ప్రైవేటు కళాశాల కంటే దీటుగా పేరు తెచ్చి పెట్టిన గురుకుల పాఠశాల విద్యార్థులు గత పోయిన ప్రభుత్వంలో పిల్లలకు అన్ని విధాల సదుపాయాలు గత ప్రభుత్వం చేసింది కానీ ఈ ప్రభుత్వం పిల్లల పట్ల చదువుల పట్ల గురుకుల పాఠశాలల పైన శ్రద్ధ వహించడం లేదు ఈ పాలకుల పిల్లలు చదువుకుంటూ తెలుసు పిల్లలతో టాయిలెట్స్ కడిగిపియడం రూములు వాషించడం కూరగాయలు కోయడం ఇలాంటి మాటలు గడుపుల పాఠశాల ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ సిగ్గుచేటు ప్రభుత్వ నిధులతో వచ్చిన కాన్సిస్టేషనుకు సంబంధించిన నిధులు ఎటు పోతున్నాయి పిల్లల పైన బాధ్యత లేని ఆఫీసర్ను వెంటనే తొలగించి మంచి అధికారిని నియమించాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిప్యూటీ సీఎం సీఎం గారిని కోరడం జరుగుతుంది లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు వడ్లూరి

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్గొండ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా ధనావత్ నరేష్ నాయక్ ఎన్నిక

**ఎన్నిక పత్రంను తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ అందచేశారు.**



**మిర్యాలగూడ 30 మే ( న్యూస్ : 9 )**దామరచర్ల మండలం కొత్తపేట గ్రామ పంచాయతీకి చెందిన ధనావత్ నరేష్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా శుక్రవారం ఎన్నికైన సందర్భంగా ధనావత్ నరేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని గిరిజన తెలగల ప్రజల సమస్యలపై అధ్యయనం చేసి సమస్యలను పరిష్కార దిశగా తనవంతుగా ఉద్యమాలను చేపడతామని అలాగే గిరిజనులకు 10% రిజర్వేషన్ అమలు చేసేంతవరకు తమ పోరాటం కొసాగిస్తామని అదేవిధంగా గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఈ ప్రభుత్వం ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు.నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనునాయక్,నాగు నాయక్, అలాగే తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరితోపాటుగా సంఘంలోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని నుండి మంచిర్యాలకు బయలుదేరుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గోదావరిఖనిలో జాగృతి నాయకులు ఘనస్వాగతం పలికినారు



**30 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా దగ్గర మంచిర్యాలకు వెళుతున్న కవితక్కకు ఘనంగా స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి దండ వేయడం జరిగింది అనంతరం కవితక్కతో కలిసి మంచిర్యాల జిల్లాలో పలు కార్యక్రమంలో పాల్గొన్న పెంట రాజేష్ జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జాగృతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాగృతి నాయకులు ఆర్జీ 1 ఇంక్లైన్ కార్మిక సంఘ నాయకుడు బొగ్గుల సాయి కృష్ణ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తోట హరీష్ గౌడ్ మురళి మున్న వెంకటేష్ సదానందం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన కొలిపాక వారి వివాహ వేడుకలు



**30మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో కొలిపాక బాపు సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకుని కుమారుని కొలిపాక ప్రవీణ్ రవళిక నూతన దంపతులను ఈరోజు గోదావరిఖనిలో పలువురు పార్టీ నాయకులు మహంకాళి స్వామి కౌశిక హరి కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించినారు అన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు గారు





**హన్మకొండ జిల్లా...**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం %+వీ=% గార్డెన్స్ నందు సీఎం సలహదారు వేం నరేందర్ రెడ్డి గారి ఓనగొని విక్రమ్ గౌడ్ - ప్రియాంక ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు.....ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# కమాన్పూర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం 8వ కాలనీ యూనియన్ ఆఫీసులో జరిగినది.

**30 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ న్యూస్**

ఈ యొక్క సమావేశానికి పెద్దపెల్లి జిల్లా పూర్వ కార్య దర్శి.గౌతమ్ గోవర్ధన్. గారు హాజరై ప్రసంగించారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అదేవిధంగా రాష్ట్ర మహాసభలు. జిల్లా మహాసభలు. జరుగుతున్న సందర్భంగా. కమాన్పూర్ మండల మహాసభలు. కూడా జరుపుకోవాలని .ఆ యొక్క మహాసభలను ఘనంగా జరుపుకొని కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకు వెళ్లే విధంగా కార్యకర్తలు పని చేయాలని .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుపరచుటకు పోరాటాలు చేయాలని .హామీలు నెరవేరేవరకు కూడా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగినది .ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ??.కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మూడోసారి వచ్చిన తర్వాత మావోయిస్టులను లేకుండా. చేస్తామని చెప్పిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా .గారు మావోయిస్టులపై దాడులు చేసి చంపడం ఎంతవరకు సమంజసం. అని ప్రశ్నిస్తా ఉన్నాం. ఇప్పటికైనా వారు చర్చలకు వస్తామంటే కేంద్ర ప్రభుత్వం



ఎందుకు పిలవడం లేదని ప్రశ్నిస్తా ఉన్నాం .కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి. మా వోయిస్టులను చర్చలకు పిలవాలని .కమ్యూనిస్టు పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. రాజ్యాంగంలో ఎక్కడ రాసి ఉంది. ఇలా చంపాలని అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా ఉన్నాం.కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసుకుంటూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నది. నిరుద్యోగ నిర్మూలిస్తానన్న ప్రభుత్వాలు .అసలు ఉద్యోగాలు .లేకుండా ప్రైవేటీకరణకు మొగ్గు చూపెట్టు తూ .పబ్లిక్ రంగ సంస్థలనే మూసివేయాలని దిశలో పనిచేయుచున్నది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదు . కొత్త రేషన్ కార్డుల విషయంలో ఇంతవరకు అమలు చేసిన దాకాలలు లేదు .కావున ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగటుతూ పోరాటాల ద్వారానే ఏదైనా సాధించుకోవచ్చని పిలుపునివ్వడం జరిగినది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పెద్దపెల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్ ప్రకాష్. కమాన్పూర్ మండలం కార్యదర్శి .కందుకూరి రాజరత్నయ్య. కాంట్రాక్ట్ కార్మిక సంఘం .రాష్ట్ర అధ్యక్షులు .బుర్ర తిరుపతి .ఆర్ .జి .టు .బ్రాంచ్ కార్యదర్శి .జిగురు రవీందర్. షేగ్గం శంకర్ .జాడి ఆంజనేయులు . ఆవుల రవికుమార్ .అల్లా రవీందర్ .బొంత రాజు.శ్రీరాములు.తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరం అన్న ఎమ్మెల్యే నాగరాజు గారు.

**పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం... పార్టీలకు అతీతంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారు..**





**హన్మకొండ జిల్లా..**సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు. నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్ 2వ వార్డుకి చెందిన వడ్లకొండ సాయి చరణ్ లివర్ సమస్య తో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి 45 లక్షల ఖర్చు చేసిన కూడ మరణించగా ఆ సమాచారం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు గారు సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో మొదటి సారిగా గొప్ప ఆలోచనతో ఏకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 6 లక్షల రూపాయల మంజూరు చేయగా నేడు ఆ చెక్కును లబ్ధిదారునికి ఎమ్మెల్యే నాగరాజు గారు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే నాగరాజు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు....ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, టౌన్ మాజీ కౌన్సిలర్లు సమ్మెట్ట సుధీర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# అనుమతులు లేని రెస్టారెంట్లో కుళ్ళిన బిర్యాని

**ఇదేంటని నిలదీసిన మహిళను బెదిరించిన రెస్టారెంట్ యజమాని గూడెం లో అనుమతులు లేని రెస్టారెంట్లు. డ్రైనేజీ లను ఆక్రమించి రెస్టారెంటు కట్టడాలు చోద్యం చూస్తూ పట్టించుకోని అధికారులు పలు దిన పత్రికల్లో అక్రమ కట్టటం అని ఆనాడే తెలియజేసిన పట్టించుకోని అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోండి అంటున్న ప్రజలు**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కొత్తగూడెం జిల్లా లో కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ లో బిర్యాని కలకలం. 27వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సమీపంలోని సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా ఉన్న రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో శుక్రవారం మధ్యాహ్నం బిర్యాని ప్రియులకు ఓ చేదు అనుభవం ఎదురయింది. పిల్లల తో బిర్యాని తిందామని వచ్చిన వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుళ్ళిన బిర్యాని వడ్డించడంతో పిల్లలతో వచ్చిన తల్లి అవక్కయింది .నిలువ చేసిన మాంసంతో బిర్యాని తయారుచేసి వచ్చిన కస్టమర్లకు కళ్ళు కప్పి తాజా బిర్యానీ అని మోసం చేస్తున్న రెస్టారెంట్ నిర్వాహకులను నిలదీయగా కావాలంటే ఏమి కావాలో రెస్టారెంట్లో ఫ్రీగా తీసుకువెళ్లండి కానీ ఇక్కడ గొడవ చేయొద్దని ఘాటుగానే హెచ్చరించిన రెస్టారెంట్ యజమాని. కోటి రూపాయలు ఖర్చు చేసి రెస్టారెంట్ నిర్మించామని మీ బిర్యాని కుళ్ళిపోతే వేరే బిర్యాని ఫ్రీగా తీసుకువెళ్లండి అంటూ హుకుం జారీ చేసిన రెస్టారెంట్ యజమాని. దీంతో ఆగ్రహించిన మహిళ నేరుగా కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది.కుళ్ళిన మాంసం తో పురుగులు పట్టిన బిర్యానీ తిన్న కస్టమర్ యజమాన్యం ను నిలదీయగా నిర్లక్ష్యంపు సమాధానం ఇవ్వడం గమనార్హం. బిర్యానీలో స్పైసీ కోసం నాణ్యతలేని పదార్థాలు కలుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం, ఇదేంటంటే ప్రశ్నించిన కస్టమర్లతో మీకు కావాలంటే ఎటువంటి బిర్యానీ అయినా డబ్బులు లేకుండా తీసుకువెళ్లండి అంతేగాని మమ్మల్ని ప్రశ్నించొద్దు అంటూ యాజమాన్యం హుకుం.గతంలో పలు రెస్టారెంట్ లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేసి జరిమానా విధించిన పరిస్థితులు, మరి కొన్ని రెస్టారెంట్లను సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. డ్రైనేజీ పై అక్రమ నిర్మాణం నిర్మించిన రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఇంత వరకు ఏ అధికారి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.మురికి కాలువపై రోజు అపరిశుద్ధ ప్రాంతంలో దూర్వసనతో అక్కడే వంటలు చేయటం కస్టమర్ల ఆరోగ్యం తో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ పైనే అక్రమ నిర్మాణం తో వాహనాల పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్న వాహనదారులు..రాజకీయ నాయకులు అండదండలతో అర్ధరాత్రి వరకు రెస్టారెంట్ ఓపెన్ చేసి ఉండటం, పార్కింగ్ వాహనాలు రోడ్ల పైకి రావడంతో నేషనల్ హైవే రోడ్డుపై ప్రయాణించే వాహనాలకు పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. రోడ్డుపై హెవీ వెహికల్స్ కు రోడ్డు కనిపించే పరిస్థితి లేకుండా యల్.ఈ.డి భారీ సెట్టింగ్స్ తో నిర్మించిన ఈ రెస్టారెంట్.ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రెస్టారెంట్ పై చర్యలు తీసుకొని, ఇకమీదట ఇలా జరగకుండా తనిఖీలు ఎప్పటికప్పుడు చేయాలని, పట్టణ వాసులు కోరుతున్నారు. కుళ్ళిన మాంసం బిర్యానితో చేదు అనుభవం ఎదురైనా కుటుంబం కార్పొరేషన్ అధికారులకు ధైర్యంతో ఫిర్యాదు చేసిన మహిళను అభినందిస్తున్న పలువురు మాంసపు బిర్యానీ ప్రియులు. ఇప్పటికైనా రెస్టారెంట్ పై దాడులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టణ ప్రజలు. ఇప్పుడైనా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోము

**శ్రీ రాగా స్కూల్ కి సిట్టింగ్ అనుమతులు లేవు...? విద్యార్థుల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త. విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నేత.. పామర్తి అంకినీడు ప్రసాద్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదర బస్తీలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు విద్యాశాఖ తరఫున ఎలాంటి అనుమతులు లేవని అందులో చదివే విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా గమనించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ అన్నారు. గత కొన్ని మేదర బస్తీ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు కొన్ని కారణాల వల్ల అకస్మాత్తుగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని అందులో చదువుతున్న విద్యార్థుల దుస్థితిని గమనించి మానవ దృక్పథంతో తాను నిర్మించుకున్న భవనాన్ని శ్రీ రాగా పాఠశాల యాజమాన్యానికి అద్దెగా ఇచ్చానని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాగ స్కూల్ యాజమాన్యానికి తాను నిర్మించుకున్న భవనాన్ని అద్దెగా ఇచ్చినప్పటికీ అద్దె చెల్లింపులో కాలయాపన చేయటమే కాకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. బకాయిలు ఉన్న తన భవనానికి సంబంధించిన అద్దెను అడిగే క్రమంలో తనపై ఎలా కేసులు పెడతారని ఆరోపించారు. పాఠశాల నిర్వహణ తీరుపై అనుమానాలు కలిగిన తాను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత విద్యాశాఖ అధికారిని అడిగితే ఆ భవనంలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు ఎలాంటి అనుమతి లేవని అధికారులే స్వయంగా చెప్పడాన్ని తాను జీనించుకోలేనని తెలిపారు. ఇంతకాలం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఒక బీసీ సంఘం నేతగా శ్రీ రాగా పాఠశాల నిర్వహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అద్దె చెల్లింపు విషయంలో దౌర్జన్యాలకు దిగారని తెలిపారు . ఇప్పటికైనా మేదర బస్సులో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాల అనుమతులు రద్దు చేయాలని అనుమతి లేని పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆరోపించారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రులు తక్షణమే మేల్కొని అనుమతి లేని పాఠశాలలో చేర్చవద్దని ప్రాధేయపడ్డారు. జిల్లాలో అనేక పాఠశాలలు విద్యాశాఖ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని ఈ విషయంపై బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాన్ని లేవదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బీసీ బీసీ సంఘం జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సోమేశ్వర గౌడ్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి , నాయకులు శంకర్ ప్రభాస్ గూడా విజయ్ పొదిల సర్వే తోటమంగా తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మంత్రి పొంగులేటి శ్రీనాన్న పర్యటన జయప్రదం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 30.** పాల్వంచ మండలం కిన్నెరసాని గురుకుల పాఠశాలలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు ఉదయం 6 గంటలకు పాఠశాల ప్రాంగణంలో శ్రమదాన్ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కాబట్టి పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలనీ కోరుతున్నాం.రెవిన్యూ, గృహనిర్మా ణ,




సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం భద్రాద్రి కొత్తగూడెంజిల్లా,విద్యానగర్‌కాలనీ, కొత్తగూడెం,

## పురుషోత్తపట్నంలో దేవాలయాల పునర్ నిర్మాణాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయల ఆర్థిక సహాయం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 30.** ఎటుపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజస్తంభ మరియు, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయలను ఆర్థిక సహాయంగా , పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారికి ఇవ్వడం జరిగింది. సొంత ఊరి మీద ఉన్న మమకారంతో ఊరికి ఏదో ఒకటి చేయాలని అనుకుంటున్న సమయంలో, దేవాలయాల పునర్నిర్మాణాల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం చేయడం తనకు చాలా సంతోషాన్నిచ్చింది అని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా



ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, మోర్తాల రామిరెడ్డి, రాయపాటి రాధాకృష్ణ, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, సా రెడ్డి, ఏడుకొండలు రెడ్డి, విజ్జగిరి రాంబాబు, సా రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రెండు నెలలు శ్రమించి వెంటలేటర్ పై ఉన్న గిరిజన యువతి కి ప్రాణదానం చేసిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సిబ్బంది

**భద్రాచలం,చర్ల ఆసుపత్రుల వైద్య సిబ్బందిని అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీ ఓ రాహుల్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** భద్రాచలం రెండు నెలల పాటు భద్రాచలం ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స అందించి పురుగుల మందును సేవించిన ఒక మహిళకు భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది ప్రాణం పోశారు. వివరాల్లోకెళ్తే, చర్ల మండలం లక్ష్మీ కాలనీకి చెందిన 22 ఏళ్ల మడకం శిరీష అనే మహిళ మోనో్క్రోటోఫోస్ అనే పురుగుల మందును రెండు నెలల క్రితం ఏప్రిల్ ఒకటవ తేదీన త్రాగి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లకు వెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి, కడుపులో ఉన్న పురుగుల మందును కొంత బయటకు తీశారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. విషపూరితమైన మోనో్క్రోటోఫోస్ పురుగుల మందు అప్పటికే ఊపిరితిత్తులపై కొంత ప్రభావం చూపించగా కోన ఊపిరి తో ఉన్న ఆమెను ఊపిరి తిత్తుల వైద్యులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రెండు నెలల పాటు వెంటలేటర్ పై చికిత్స అందించి ఆ మహిళ ప్రాణాన్ని నిలబెట్టారు. ఆమెను డిస్చార్జ్ చేసే క్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి ఆమెకు చికిత్స చేసిన డాక్టర్ జగదీష్



మరియు ఇతర వైద్య సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భద్రాచలం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ను అభినందించారు. రెండు నెలలు కష్టపడి వెంటిలేటర్ పై ఉన్న మహిళకు ఊపిరి పోసినందుకు భద్రాచలం వైద్య సిబ్బందిని మరియు వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స చేసినందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ మరియు జిల్లా ఆసుపత్రుల ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రోగుల పట్ల అంకిత భావంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులురెండు నెలలు రేయింబవళ్లు ఎంతో ఓపికతో చికిత్స చేసి తన బిడ్డను కంటికి రెప్పలా కాపాడిన భద్రాచలం వైద్య సిబ్బందికి శిరీష తండ్రి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు. నా కూతురికి పునర్జన్మ ప్రసాదించిన భద్రాచలం , చర్ల వైద్యులకు, వైద్య సిబ్బందికి ఏమిచ్చిన రుణం తీర్చుకోలేనూ " అని ఆనందభాష్పాలతో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

# పొరపాట్లు పునరావృతం కావొద్దు. -జాగ్రత్తగా మదింపు చేయాలి -తప్పులు చేస్తే చర్యలు తప్పవు. -బోర్డ్ అబ్జర్వర్ భీమ్ సింగ్




**సిద్దిపేట జిల్లా** ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ మూల్యాంకనంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పులు చేస్తే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డ్ అబ్జర్వర్ భీమ్ సింగ్ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) లో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మూల్యాంకన కేంద్రం అధికారి



రవీందర్ రెడ్డి తో కలిసి అధ్యాపకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాట్లను క్యాంపు అధికారుల దృష్టికి తెచ్చామని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఎగ్జామినర్ మదింపు చేసిన పేపర్ ను సిఈ లేదా ఎస్ ఈ మదింపు చేస్తే ఐదు మార్కులు కంటే ఎక్కువ తేడా వస్తే సంబంధిత ఏఈకి మెమో జారీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మూల్యాంకన కేంద్రం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉందని, హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి అంశాన్ని గమనిస్తున్నట్లు చెప్పారు. అధ్యాపకులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విద్యార్థుల జవాబు పత్రాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మదింపు చేయాలని సూచించారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ప్రతి రెండు బోర్డులకు ఒక సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ ను నియామకం చేశామన్నారు. చీఫ్ ఎగ్జామినర్(సి ఈ) లు , స్క్రూటినైజర్లు వారి విధులను పక్కాగా చేస్తే పొరపాట్లకు తావుండదని చెప్పారు. క్యాంపు అధికారి, డిఐఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట మూల్యాంకన కేంద్రానికి మంచి పేరు ఉందని, అధ్యాపకులు నిబద్ధతతో పనిచేసి విద్యార్థులకు నష్టం జరగకుండా మదింపు చేసి మంచి పేరును నిలుపుకోవాలని సూచించారు. జనరల్ఏ-1 సత్యనారాయణరెడ్డి, జనరల్-2 మంజుల తదితరులు పాల్గొన్నారు..

# ఆడబిడ్డల వివాహానికి ఆపద్బాంధవుడిగా అండగా నిలుస్తున్న ధర్మవరం బ్రహ్మం

**సిద్దిపేట జిల్లా :** శుక్రవారం రోజున సిద్దిపేట ధర్మవరం బ్రహ్మం ఇంటిలో విఠలపురం గ్రామము కు చెందిన కలకుంట్ల వసంత - కీర్తిశేషులు లక్ష్మణ్ గారి కనిష్ట పుత్రిక "సింధు " వివాహానికి పూస్తే మట్టెలు ,గాజులు ను మున్సిపల్ కౌన్సిలర్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు "ధర్మవరం బ్రహ్మం" మాజీ మున్సిపల్ కౌన్సిలర్ "ధర్మవరం స్వప్న" అందజేయడం జరిగింది. ఈ సందర్భగా బ్రహ్మం మాట్లాడుతూ అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే ,మట్టెలు, చీర, గాజులు అందజేయడం సంతోషంగా



ఉంది వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ నా వంతు సహాయం చేయడం జరుగుతుంది ..ఈ కార్యక్రమంలో పెళ్లికూతురు తల్లి బంగారం రాజు, మామ పాల్గొన్నారు.

# హిందీ భాష లో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చెయ్యండి

**సిద్దిపేట జిల్లా** సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులకు పది రోజులుగా రెండు విడతల్లో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల లో శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గాజిల్లా విద్యాధికారి శ్రీ ఈ.శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ హిందీ భాష లో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేసి హిందీ భాషా అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు . హిందీ ఉపాధ్యాయుల్లో సామర్థ్య నిర్మాణం కొరకు కృషి చేసిన డి ఆర్ పి లకు కృతజ్ఞతలు తెలియచేస్తారు. ఈ ఐదు రోజులలో ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చామ న్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులు అందరూ క్రియాశీలకంగా పాల్గొని పాఠ్య ప్రణాళికలు, పాఠ్య సాధనాలు ప్రదర్శించి, ప్రతిరోజు ఎంతో ఉత్సాహంగా కవితలు, కథలు, పాటలు, మొదలగు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని



విజయవంతం చేశార న్నారు. ? హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులకి హిందీ భాషా వచ్చేటట్లు కృషి చేయాలన్నారు.జాతియ భాషా అభివృద్ధి కోసం కృషి చేయాలనీ సూచించారు ఈ సందర్భంగా డిస్టిక్ రిసోర్స్ పర్సన్ లను మరియు ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులను శ్రీనివాస్



రెడ్డి సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా హిందీ ఉపాధ్యాయులు,కోర్సు కోఆ ర్డినేటర్ మనోహర్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జి. తిరుపతి రెడ్డి, డి ఆర్ పి లు డాక్టర్ సుధాకర్, రవూఫ్, వెం కట రాజం, డాక్టర్ బాలయ్య, గణేష్, డాక్టర్‌బాబు,మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ముదిరాజుల పెద్ద పండుగ పెద్దమ్మ పండుగ

## 19 వ వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక కౌన్సిలర్ విజేందర్ రెడ్డి...

**సిద్దిపేట జిల్లా** సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట పట్టణంలోని లింగారెడ్డిపల్లి ఒకటో వార్డ్ లో శ్రీ పెద్దమ్మ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు. 19 వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వార్డ్ కౌన్సిలర్ విజేందర్ రెడ్డి. విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజుల కులదేవత పెద్దమ్మ దేవత. ముదిరాజులంతా శు క్రవారం రోజున లింగారెడ్డి పల్లె వార్డులో పెద్దమ్మను కొలవడం వార్షికోత్సవాలు చేయడం చాలా సంతోషం. ముదిరాజులందరికీ



అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కదుర్ల బాలయ్యా, బోనాల ఉప్పలయ్య, తాటికొండ రమేష్, పోతుల మహేష్,రాయవేణి ప్రశాంత్, పిన్నింటి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో నీలి విప్లవానికి స్వర్ణయుగం : పల్లెబోయిన అశోక్

**ఖైరతాబాద్, మే 30 :** పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీలి విప్లవానికి స్వర్ణయుగమని, కేసీఆర్ మత్స్యకారుల సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, జిల్లా అధ్యక్షులు, చీఫ్ ప్రమోటర్స్‌తో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మత్స్యకారులపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత మత్స్యకారులకు గడ్డు కాలం మొదలైందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, మత్స్య పరిశ్రమను నిర్వీర్యం చేసే పని పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల కాలంలో చెరువులు, రిజర్వాయర్లు నిండుకుండలుగా మార్చారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నూతన రిజర్వాయర్ల నిర్మాణం, బ్యాక్ వాటర్ పెంపు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్దరణ లాంటివి చేపట్టారని, మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేశారని, 33 జిల్లాల వారీగా సహకార సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. 2,250 గా ఉన్న సొసైటీలను అడ్డుగా ఉన్న నిబంధనలను తొలగించి 6,500లకు పెంచారని, నేడు 4.65లక్షల సభ్యులతో సొసైటీ విరాజిల్లిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్య సంపదను పెంచడానికి అత్యధిక బడ్జెట్‌ను కేటాయించిందన్నారు.వెయ్యి కోట్ల నిధులతో సమగ్ర మత్స్య అభివృద్ధి పథకాన్ని అమలుపర్చిందని, అలాగే ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంతో లక్షలాది మంది మత్స్యకారులకు లబ్ది చేకూరిందన్నారు. వాటితో పాటు చేపల మార్కెటింగ్ కోసం అవసరమైన వాహనాలను కేటాయించి మత్స్యకారుల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశారన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.20కోట్లు మాత్రమే కేటాయించిందని, 2023-24 సంవత్సరానికి గాను చేపపిల్లలు పంపిణీ చేసిన రైతులకు దాదాపు రూ.70 కోట్లు చెల్లించాల్సి ఉండగా, 16 నెలలుగా




ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటలపై ముదిరాజ్‌లు, బెస్తలకు హక్కులు ఉండే విధంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి విస్మరించారన్నారు.అందాల పోటీలకు రూ.200 కోట్లు పెట్టిన ప్రభుత్వం సంపదను పెంచే మత్స్యకారులకు కనీసం రూ.100కోట్లు కేటాయించకపోవడం విచారకరమన్నారు. 1025 నమోదిత ప్రాథమిక మతస్యకారుల సహకార సంఆలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. వానా కాలం ప్రారంభమైన నేపథ్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీకి కనీసం టెండర్లు కూడా పిలువకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి అద్దంపడుతుందన్నారు. తక్షణమే చేపపిల్లల పంపిణీ చేయాలని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో మత్స్యశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ప్రభుత్వాన్ని ఎండగడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు బి. సత్తయ్య, లక్ష్మణ్, సమ్మయ్య, బాలు ముదిరాజ్, యాదగిరి, మేడ్చల్, జనగామ జిల్లా ఫిషరీస్ సొసైటీ చైర్మన్లు మన్నె రాజు, నీల రాజు, వెంకటేశ్, రాజ్ కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు అదృశ్యం




**ఖైరతాబాద్, మే 30 :** ఇంటి నుంచి బయటకు వెళ్లి ఓ వ్యక్తి కనిపించకుండా పోయాడు. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ్‌నగర్‌కు చెందిన రెడ్డి నాగేశ్వర్ రావు (48) ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గత తొమ్మిది రోజులుగా కుటుంబ సభ్యులు అతని ఆచూకి కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెడ్డి నాగేశ్వర్ రావు మానసిక స్థితి సరిగా లేదని, ఇప్పటికే 10 సార్లకు పైగా ఇంటి నుంచి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మహిళ అదృశ్యంఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ మహిళా వెళ్లిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% ఖైరతాబాద్‌లోని ఇందిరానగర్‌కు చెందిన ఫాతిమా అలియాస్ రాజమ్మ (43) ఈ నెల 22న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. వారం రోజులు గడిచినా తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పచ్చరంగు చీర ధరించిన ఫాతిమా ఆచూకి తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# రాజన్న గోశాలలో కోడెల మృత్యుఘోష

**వేములవాడ, మే 30 :** దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ వేములవాడ రాజన్న ఆలయంలో ఉంది. ప్రస్తుతం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యుఘోషతో విలవిలలాడుతోంది. రాజన్నకు భక్తులు సమర్పించిన నిజ కోడేలు తిప్పాపూర్‌లోని గోశాలకు తరలిస్తుండగా ప్రస్తుతం అవి పరిమితికి మించి ఉండడం, పర్యవేక్షణ లోపం వాటికి శాపంగా మారింది. శుక్రవారం గోశాలలో 8 కోడెలు మృతిచెందగా పుట్టుచప్పుడు కాకుండా సిబ్బంది ఖననం చేశారు. నిత్యం పదుల సంఖ్యలో స్వామివారి గోశాలలోని కోడెలు మృత్యువాత పడుతుండగా ఆలయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. దక్షణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడె మొక్కుపై రూ. 22 కోట్లకు పైగా



ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన నిజ కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి వ్యక్తిగతంగా వాటిని సంరక్షిస్తానని అఫిడవిట్ తీసుకొని అప్పగించే విధానం ఉండగా పెద్ద మొత్తంలో ఒకరికి అప్పగించగా వివాదానికి దారితీసింది. అయితే ప్రస్తుతం స్వామివారికి భక్తుల సమర్పిస్తున్న నిజ కోడేలను తిప్పాపూర్ గోశాలలో నిలువ ఉంచుతున్నారు. దాని పరిధిలో సుమారు 600 వరకే ఉండే వసతి సౌకర్యాలు ఉండగా ప్రస్తుతం రాజన్న గోశాలలో 1250 పైగా కోడెలు రావడంతో సరియైన వసతి సౌకర్యం లేక మృత్యువాత పడుతున్నట్లుగా భక్తులు ఆరోపిస్తున్నారు. వందల కోట్ల ఆదాయం ఉన్న కోడెల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టికల్ 370 రద్దు అభినందనీయం.. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన కాంగ్రెస్ సీనియర్ నేత

**న్యూ ఢిల్లీ.** ఇటీవలే కాలంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలు కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారు. మోదీ ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ముందు వరుసలో ఉండగా.. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి మరో కాంగ్రెస్ సీనియర్ నేత వచ్చి చేరారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తాజాగా సమర్థించారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన అఖిలపక్ష బృందంలో భాగంగా ఇండోనేసియాలోపర్యటించిన ఖుర్షీద్ ఈ సందర్భంగా అక్కడ



మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కశ్మీర్‌కు చాలాకాలం ఒక పెద్ద సమస్య ఉండేది.ప్రత్యేక హెూదా ఇచ్చే రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ భారతదేశంలోని మిగతా ప్రాంతాల నుంచి జమ్ముకశ్మీర్ వేరుగా ఉందనే భావన చాలా కాలంగా ఉంది. తాము విడిగా ఉన్నామనే అభిప్రాయం అక్కడ చాలామందిలో ఉండేది. అయితే, 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో ఈ భావన తొలిగిపోయింది. ఈ నిర్ణయం జమ్ము కశ్మీర్‌లో అభివృద్ధికి బాటలు వేస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేశాక అక్కడ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 65 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇది కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు దోహదపడిందని' అని ఖుర్షీద్ అన్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించిన తర్వాతే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టండి

**కొడంగల్, మే 30 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామ శివారులో మెడికల్ అండ్ వెటర్నరీ కళాశాల నిర్మాణం కోసం 60 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. మెడికల్ కాలేజీకి కేటాయించిన భూమిలో స్మశానవాటిక ఉందని, ఊరికి స్మశానం లేకపోతే ఎలా అంటూ గ్రామస్తులు నిలదీశారు. స్మశానవాటికకు 5 ఎకరాలను కేటాయించిన తరువాతనే కాలేజీ నిర్మాణం మొదలుపెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అప్పాయిపల్లి



గ్రామ సమీపంలో నీ 19 సర్వే నెంబర్‌లో మెడికల్ అండ్ వెటర్నరీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న 60 ఎకరా లలో భూమిలో మెడికల్ కళాశాల భూమికి ఆనుకొని స్మశాన వాటిక ఉంది. స్మశాన వాటికకు ప్రత్యేకంగా ఐదు ఎకరాలు కేటా యించిన తర్వాతనే మెడికల్ కళాశాల పనులు ప్రారంభించాలని మెడికల్ కళాశాల పనులకు గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రస్తుతం స్మశాన వాటిక గ్రామానికి ఆనుకుని ఉందని ముమ్మందు గ్రామం మరింత విస్తరించినప్పుడు స్మశాన వాటిక ఇబ్బందులు తలెత్తె అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఏ పద్ధతిలోనైనా అణిచివేస్తాం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**గోవా:** యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్(%=ఖుయఅఖ్ఫ్త్ర ాఱఅస్త్రష్ట%) ఇవాళ సందర్శించారు. అక్కడ ఆయన నేవీ సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. చాలా తక్కువ సమయంలోనే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను, వాళ్ల ఉద్దేశాలను ధ్వంసం చేశామన్నారు. మనం ఎంతో శక్తివంతమైన దాడి చేశామని, ఆ దాడుల్ని విరమించుకునేలా చేయాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను వేడుకున్నదని రాజ్‌నాథ్ తెలిపారు. మన సైనిక దళాలు ఎంతో వేగంగా, గాఢాంగా, స్పష్టమైన దాడులు చేశాయని, అసాధారణ రీతిలో ఆ దాడులు జరిగినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులకే కాదు, వాళ్లను పెంచి పోషించే వాళ్లకు కూడా స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు



తెలిపారు.సమగ్రమైన రీతిలో సాగిన ఆపరేషన్‌లో భారతీయ నౌకాదళ పాత్ర కూడా అద్భుతమైందని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పాకిస్థానీ నేలపై ఉన్న ఉగ్ర స్థావరాలను ఐఏఎఫ్ ధ్వంసం చేస్తే, అరేబియా సముద్రంలో ఉన్న భారత యుద్ధ నౌకలు.. పాకిస్థానీ నేవీని తీరానికి పరిమితం చేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదు అని, ఉగ్రవాదంపై అది మూకుమ్మడి దాడి అని రాజ్‌నాథ్ చెప్పారు. పాక్ ఉగ్రవాదులను నాశనం చేసేందుకు ఏ పద్ధతినైనా అనుసరిస్తామని, పాక్ ఊహించలేని పద్ధతుల్లో ఆ చర్యలు ఉంటాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాకిస్థాన్ ఆడుతున్న ప్రమాదకర ఉగ్రవాద ఆట ఇప్పుడు ముగిసిందన్నారు.

# గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు హైదరాబాద్ పై చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన జగదీష్ రెడ్డి



**హైదరాబాద్:** ఆంధ్రా మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 2004తోనే తెలంగాణలో చంద్రాబాబు చరిత్ర ముగిసిందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి ఆయన వల్లే జరిగిందంటే నవ్వొస్తుందంటూ ఎద్దేవా చేశారు. 2004లో సమైక్య ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.26 వేల లోపేనని స్పష్టం చేశారు. 2014 నుంచి ఆంధ్రలో మీ ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గుర్తుచేసుకోవాలంటూ చరకలంటించారు.కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు.ఆంధ్రా మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అన్నిరంగాలు అభివృద్ధిలో దూసుకుపోయాయని వెల్లడించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో తెలంగాణాలో రూ.1.12 లక్షల తలసరి ఆదాయముంటే.. కేసీఆర్ పాలనలో రూ.3.70 లక్షలకు చేరిందన్నారు. ఇప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయ రూ.2.50 లక్షలు మాత్రమేనని వెల్లడించారు. నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే ఏపీ ఆదాయం ఎందుకు పెరుగుతలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మీద ఆయనకు ప్రేమలేకన లేదా ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామనుకుంటున్నారా అని నిలదీశారు. చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి బడుగుల లింగయ్య యాదవ్



**సూర్యాపేట :** జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని, బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.కే కసీఆర్ నాయకత్వంలో 14 ఏండ్ల పాటు ఉద్యమం నడిపి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చావు అంచులకు కేసీఆర్ వెళితే 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. సాధించుకున్న ప్రత్యేక తెలంగాణను ఎలాగైనా అభివృద్ధి పథంలో ఉంచాలని పదేళ్ల పాటు కేసీఆర్ శ్రమించి అభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపాడన్నారు. నాటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ పరిస్థితులు, బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన అభివృద్ధితో పాటు ఇతర కార్యక్రమాలపై మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అన్ని నియోజకవర్గాల వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ఇసుక టిప్పర్ ఢీ.. ద్విచక్రవాహనదారుడు మృతి


**మక్తల్ :** మండలంలో ఇసుక టిప్పర్ల అతివేగం ప్రజల ప్రాణాలు హరిస్తున్నాయి. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని గొల్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన గోసాయి అంజప్ప (47)ను ఇసుక టిప్పర్ ఢీ కొనగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.సిలిండర్ స్టవ్‌లు మరమ్మతులు



చేసుకునే అంజప్ప శుక్రవారం ద్విచక్రవాహనంపై మరో గ్రామానికి వెళ్తుండగా మక్తల్ నుంచి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్ ఢీ కొట్టి ఈడ్చుకెళ్లింది. దీంతో అంజప్ప అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నాడని గ్రామస్థులు తెలిపారు.అధికార పార్టీకి చెందిన ఇసుక కాంట్రాక్టర్లు తమకిష్టం వచ్చిన రీతిలో ఇసుక రీచ్‌లో నడపడంతో పాటు, అనుమతులు లేకున్నప్పటికీ రాత్రి సమయంలో వందలాది టిప్పర్లతో ఇసుకను రవాణా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఇదిలా ఉండగా శుక్రవారం మరొక టిప్పర్ మక్తల్ మండలం జక్లేర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీంతో బస్సు వెనుక భాగం స్వల్పంగా దెబ్బ తింది.

## షాద్‌నగర్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాహనానికి ప్రమాదం..

**మహబూబ్‌నగర్ :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. శు క్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న టీజీ 38 6669 నెంబర్ గల ఇన్నోవా కారును పక్కన నుండి వస్తున్న ఐ 20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్‌నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఎమ్మెల్యే కారుకు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం



అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పోలీసులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు

## పాక్‌లో ౯౦ రోజులు ఉన్నాడు.. సిమ్ కార్డులు దుర్వినియోగం చేశాడు.. పోలీసులకు చిక్కాడు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయటకొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న



వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్(%బా×బా%)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్(%×బా×%) అధికారులను కలిసినట్లు అనుమాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం కాసిమ్‌పై కేసు నమోదుచేసి, దర్యాప్తుచేస్తున్నామన్నారు.

## పేలిన టైరు.. సూర్యాపేటలో ట్రావెల్స్ బస్సు దగ్ధం

**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా మోతె వద్ద పెను ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలడంతో మంటలు చెలరేగాయి. శు క్రవారం తెల్లవారుజామున మోతె సమీపంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలిపోయింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. క్రమంగా మంటలు విస్తరించడంతో బస్సు దగ్ధమైంది. అయితే అందులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పించి.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో

# కంటితుడుపు మద్దతు ధరలు

**• ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం • స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**

**న్యూఢిల్లీ,మే30:** వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు- ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు- వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు-బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 - 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# శనీశ్వర అనుగ్రహం పొందాలి ! (ఆధ్యాత్మిక చింతన )

**కాకినాడ,మే30:** శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమా గ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం- అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం- అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన



కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామ ధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వ రుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.



# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

**• ఆ ప్రాంత ఇప్పడు దేశంలో మమేకం అయ్యింది**

**• అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది**

**• కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్**

**న్యూఢిల్లీ,మే30:** జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు- ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా-టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేధావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు- చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరిం చాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడ మే కాకుం డా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి బలవన్మరణం
# గ్రామపంచాయతీ ముందు స్థానికుల ధర్నా

**యాచారం, మే30 :** ఇందిరమ్మ ఇల్లు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. దీనికి సంబంధించి సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ (44) అనే వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి సొంతిల్లు లేకపోవడంతో ఇందిరమ్మ లిస్టులో అతని పేరు సైతం వచ్చింది. కానీ చివరిలో తన పేరు లిస్టులో లేకపోవడంతో అతను తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గ్రామంలో ఇల్లు మంజూరైన వారందరూ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసుకొంటున్నారు. కానీ అశోక్ పేరు లేకపోవడంతో అతను ఆవేదన చెందాడు. ఇంట్లో తెల్లవారుజామున ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. నా చావుకు కారణం ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేసిన కాంగ్రెస్ నాయకులు అని తన చేతిపై రాసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.సంఘటన స్థలాన్ని సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. గత కొన్నేళ్లుగా సొంత ఇంటికోసం అతను ఎంత గానో ఇబ్బందులకు గురవుతున్నట్లు అతని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంటి స్థలం లేకున్నప్పటికీ ఇంటి స్థలం



చూసుకునేలోపే మంజూరు చేసిన ఇంటిని రద్దు చేశారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన మోసంతోనే తన భర్త మృతి చెందినట్లు మృతుని భార్య కన్నీరు మున్నీరుగా విలపించింది. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతోనే తన భర్త ఉరేసుకొని చనిపోయాడని, తన ముగ్గురు ఆడబిడ్డలను ఎలా పోషించాలని బోరున విలపించింది. ఆమె అర్తనాదాలు అందరిని కంటతడి పెట్టించాయి. గతంలో గ్రామ వార్డు సభ్యునిగా పనిచేసినప్పటికీ అశోక్ సొంత ఇల్లు లేకపోవడం ఎంతో బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనచింతపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అశోక్ మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, బీఆర్ఎస్, సీపీఎం తదితర పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు ఒక సారిగా మిన్నంటాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యకుడు రమేశ్ గౌడ్ నాయకులు లిక్కి నర్సింహారెడ్డి, వెంకటయ్య, యాదయ్య గౌడ్, కాజు, గోపాల్ చేరుకొని గ్రామస్తుల ధర్నాకు మద్దతు తెలిపారు. పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న రెండెకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని నిరుపేదలకు పంపిణి చేసి, వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరారు. గ్రామపంచాయతీ ముందు కొన్ని గంటల పాటు ధర్నా కొనసాగిస్తున్నా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు కొంచెమైనా స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి బాధితుని కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

## అప్పుల వివాదం.. యువకుడి దారుణ హత్య..

**బండ్లగూడ, మే 30:** ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితుడే అతడిని మట్టుబెట్టాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్నేహితులైన సిద్ధార్థ రెడ్డి, సాయి కార్తీక్ మధ్య డబ్బులు విషయంలో గొడవ జరిగింది. గురువారం అర్ధరాత్రి వీరు బుద్వేల్‌లో ఉన్న ఓ గదిలో




మద్యం సేవించారు. గతంలో సిద్దార్థ రెడ్డి వద్ద సాయి కార్తీక్ రూ. 8 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. డబ్బుల విషయంలో మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో సాయి కార్తిక్‌పై సిద్దార్థ రెడ్డి దాడి చేయడంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న
## వరద 10 గేట్లు ఎత్తివేత

**మహబూబ్‌నగర్:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కృష్ణ, తుంగభద్ర నదులకు వరద మొదలైంది. కృష్ణమ్మకు ఒక్కసారిగా ప్రవాహం పెరగడంతో జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. ఎగువనుంచి 97 క్యూసెక్కుల వరస్తుండటంతో ప్రాజెక్టు 10 గేట్లను తెరిచిన అధికారులు దిగువకు 90,394 క్యూసెక్కులను శ్రీశైలం జలాశయం వైపు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 9.657 టీఎంసీలు కాగా, ఇప్పుడు 7.740



టీఎంసీలు ఉన్నాయి. జూరాల నిటీమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 317.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉన్నది.ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టు నుంచి 90,394 క్యూసెక్కులు, సుంకేశుల జలాశయం నుంచి 8,824 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఉదయం 6 గంటల సమయానికి ప్రాజెక్టులో 818.20 అడుగల నీటిమట్టం ఉంది. నీటి నిల్వ 39.55 టీఎంసీలు ఉన్నాయి.కాగా, వర్షాకాలం ఇంకా ప్రారంభం కాకముందే ప్రధాన నదులకు వరద పోటెత్తడం ఇదే తొలిసారి. నాలుగు రోజుల కిందట కృష్ణానదికి స్వల్పంగా వచ్చిన వరద క్రమంగా పెరుగుతూ కొన్ని గంటల్లోనే జూరాల నిండిపోయింది. శుక్రవారం వరకు ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నదని, దీంతో మరిన్ని గేట్లు తెరిచే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉగ్రవాదుల మృతికి సంతాపమా..? కొలంబియా
# ప్రభుత్వ వైఖరి పట్ల శశిథరూర్ అసహనం

**పహల్గాం** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, మరణించిన ఉగ్రవాదులపట్ల కొలంబియా (%జశీశ్రీశీఎఎఖు%) ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ ఎంపీ  అసంతృప్తి వ్యక్తం చేశారు.పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి



వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు.దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించిందని ఈ సందర్భంగా శశిథరూర్ గుర్తు చేశారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని వెల్లడించారు. పాక్‌లో వినియోగంలో ఉన్న రక్షణ పరికరాల్లో దాదాపు 81శాతం చైనా నుంచి దిగుమతి చేసుకున్నవేనని తెలిపారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు థరూర్ వెల్లడించారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం : ఇడికూడ వెంకటేశ్

**చండూరు, మే 30 :** ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసిక ఆరోగ్యం పొందవచ్చు అని యోగా నిర్వాహకుడు ఇడికూడ వెంకటేశ్ అన్నారు. అంతర్జాతీయ యోగా వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్‌తో



యోగాసనాలు వేయించారు. చండూరు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా నేర్పించనున్నట్లు తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి చదువుల్లో అద్భుతంగా రాణిస్తారన్నారు.

# భారత సైనిక శక్తిపై రేవంత్ వ్యాఖ్యలు
# బాధ్యతారాహిత్యం.. మండిపడ్డ రావుల శ్రీధర్ రెడ్డి

**హైదరాబాద్ :** జై హింద్ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో భారత సైన్యాన్ని భాగస్వామ్యం చేయొద్దన్నారు. కాంగ్రెస్ అధిష్టానం మెప్పుకోసమే రేవంత్ రెడ్డి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. భారత సైన్యానికి సంబంధించిన రహస్య అంశాలను బయటపెట్టాలని అనడం కరెక్ట్ కాదన్నారు. నకిలీ దేశభక్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఇదే రేవంత్ రెడ్డి సైనికులకు మద్దతుగా ర్యాలీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అసలు కాశ్మీర్లో కుంపటి పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే పిఓకే ఇండియాకు వచ్చేదని సీఎం రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని అన్నారు. రాహుల్



గాంధీ మెప్పుకోసం రేవంత్ రెడ్డి సైనికులపై మాట్లాడారని ఆగ్రహించారు. కాంగ్రెస్ పార్టీ దేశం మీదకు ఎలాంటి నాయకులను వదులుతుందో ప్రజలు గమనించాలి అని.. కాంగ్రెస్, బిజెపిలో సైనికుల త్యాగాలను అవమానించడం సరికాదన్నారు. సైనిక దళాలకు దేశం యావత్ అండగా ఉండాలన్నారు. రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లిన రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. భారత ఆర్మీ శక్తి సామర్థ్యాలను రేవంత్ రెడ్డి శంకించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశం మీదకు ఎలాంటి నాయకులను వదు లుతుందో ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణను కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పాలన చూసి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ తెలంగాణలో బలమైన శక్తి అని ఈ సందర్భంగా రావుల స్పష్టం చేశారు. బిజెపిలో బీఆర్ఎస్ విలీనం కాదన్నారు. విలీనం కావాల్సిన అవసరం బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు లేవని, ఇలాంటి చర్చలకు తావే లేదని ఆయన పేర్కొన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి  ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, మే 30 :** ఉపాధి హామీ పథకాన్నిపేదలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామ పంచాయతీ రాజారామ్ తండాలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి శ్రామికులకు రాజారామ్ తండా నందు 100 బాస్కెట్లు (బొచ్చలు), 60 గడ్డపారులు పంపిణీ చేశారు. అలాగే బోడు గ్రామ పంచాయతీ



బోడు గ్రామం నందు పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 100 బొచ్చలు, 60 గడ్డపారలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాది హామీ పథకం పేదలకు మంచి వరమని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతిరోజు ప్రతి శ్రామికుడు రూ.307 పనిని ఖచ్చితంగా కొలతల ప్రకారం చేయాలన్నారు. మండలంలో బోరు బావి ఉన్న ప్రతి రైతు విధిగా ఫారం పాండ్ పనులు వారి భూముల్లో నిర్మించుకుని ఆర్థికంగా పురోగతి చెందాలని ఆకాంక్షించారు. పండ్ల తోటలు పెంపకం, మునగ సాగు, చేప పిల్లల పెంపకం, పశువులకు, మేకలకు షెడ్లు ఉపాధి హామీ నుంచి ఇస్తున్నందున మండలంలో ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శ్రామికుడు తప్పక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

## ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలను పోషించేందుకు.. దొంగగా మారిన వ్యక్తి

**బెంగళూరు:** ఒక వ్యక్తికి ముగ్గురు భార్యలు ఉన్నారు. వారిని చూసుకోవడంతోపాటు 9 మంది పిల్లలను పోషించేందుకు అతడు దొంగగా మారాడు. ఒక కుమారుడికి దొంగతనంలో ట్రైనింగ్ కూడా ఇచ్చాడు. తండ్రీకొడుకులు కలిసి చోరీలకు పాల్పడ్డారు. ఒక దొంగతనం కేసులో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల బాబాజాన్‌కు ముగ్గురు భార్యలున్నారు. శ్రీరంగపట్నం, అనేకల్, చిక్కబళ్లాపురలో విడివిడిగా వారు నివసిస్తున్నారు. అతడికి 9 మంది సంతానం. ఎనిమిది మంది కుమార్తెలు కాగా ఒక కుమారుడు. కాగా, ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలున్న పెద్ద కుటుంబాన్ని పోషించేందుకు బాబాజాన్ దొంగగా మారాడు. బెంగళూరులో వరుస దొంగతనాలకు



పాల్పడ్డాడు. మైనర్ కుమారుడికి చోరీలు చేయడంలో శిక్షణ ఇచ్చాడు. మే 7న బెట్టదసనపురలోని 56 ఏళ్ల మహిళ ఇంట్లో తండ్రీకొడుకులు చోరీకి పాల్పడ్డారు. బట్టలు ఆరవేసేందుకు ఆమె టెర్రస్ పైకి వెళ్లగా ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదును దొంగిలించారు.మరోవైపు ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. చివరకు బాబాజాన్, అతడి మైనర్ కుమారుడ్ని పట్టుకున్నారు. ఆ వ్యక్తిని ప్రశ్నించగా ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలున్న పెద్ద కుటుంబాన్ని పోషించేందుకు దొంగగా మారినట్లు పోలీసులకు చెప్పాడు. అతడ్ని విచారించడంతో 9 చోరీ కేసులను ఛేదించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. 180 గ్రాముల బంగారం, 550 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం, కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## బాణసంచా కర్మాగారంలో పేలుడు.. ఐదుగురు మృతి, పలువురికి గాయాలు

**చండీగఢ్:** బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగింది. పేలుడు ధాటికి రెండస్తుల బిల్డింగ్ కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది



అక్కడకు చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. పంజాబ్‌లోని శ్రీ ముక్తసర్ సాహిబ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సింగ్‌వాలా గ్రామ శివార్లలో ఉన్న క్రాకర్స్ తయారీ, ప్యాకేజింగ్ యూనిట్‌లో పేలుడు జరిగింది. పేలుడు తీవ్రత వల్ల రెండు అంతస్తుల భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది కూలీలు గాయపడ్డారు.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. తార్సేమ్ సింగ్‌కు చెందిన బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగిందని లాంబి డీఎస్పీ జస్పాల్ సింగ్ తెలిపారు. పేలుడు వెనుక గల కారణం గురించి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. క్రాకర్స్ ఫ్యాక్టరీలో పని చేసే కార్మికుల్లో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందినవారని అన్నారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

# పేదల వైద్య సేవలకు సహకారం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, మే 30 :** పేదల వైద్య సేవలకు సహకారం అందిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లాలాగూడ నివాసి వసంత, తుకారం గేట్ నివాసి మణెమ్మలు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యేకు సమాచారం అందింది. ఈ క్రమంలో వారికి రూ. మూడు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను, చెక్కులను సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నిరుపేదలు వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫల్‌మండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భూభారతి సదస్సులు నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి కలెక్టర్ బీఎం సంతోష్

**జోగులాంబ గద్వాల :** జూన్ 3 నుంచి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహసీలార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలకు అవగాహన సదస్సు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్ మార్పులు- చేర్పులు, వారసత్వ




భూములు, సాదా బైనామాలు, ఓఆర్సీ వంటి సేవలు సులభతరం అవుతుందని వివరించారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు. జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి, ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డీజీపీ

**తిరుమల :** ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం తిరుమలలో( %ఱఱతీబఝశ్రీఖ% ) వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం వద్ద అర్చకులు, అధికారులు డీజీపీకి స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీ వారి ప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు , లామినేటెడ్ లామినేటెడ్ ఫోటోను అందజేశారు. ఆలయ వేదపండితులు రంగనాయకుల మండపంలో ఆయనకు వేదాశ్వీరచనం చేశారు. ఆయన వెంట సీవీఎస్వో వి. హర్షవర్ధన్ రాజు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు హాజరయ్యారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ



కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లునిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 69,019 మంది భక్తులు దర్శించుకోగా 37,774 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.42 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు

# కొత్తగూడెం పోలీసుల ఎదుట 17 మంది మావోయిస్టులు లొంగుబాటు

**వారిలో ఆరుగురు మహిళలు వివరాలు వెల్లడించిన భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం ప్రగతి మైదాన్ 30, మే :** మావోయిస్టు పార్టీకి చెందిన 17 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకులు, సభ్యులు వరుసగా లొంగుబాటు మార్గాన్ని ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగానే జిల్లా పోలీసుల ఎదుట ఆరుగురు మహిళా సభ్యులతో సహా 17 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు చెప్పారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు పార్టీ



సభ్యులు, 11 మంది మిలీషియా సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 282 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోయినట్లు వివరించారు. వారిలో ఒక డీవీసీఎం, 13 మంది ఏరియా కమిటీ/ పీపీసీ సభ్యులు, 32 మంది పార్టీ సభ్యులు, 105 మంది మిలీషియా సభ్యులు, 33 మంది ఆర్పీసీ సభ్యులు, 47 మంది డీఏకేఎంఎస్/ కేఏఎంఎస్, 30 మంది చైతన్య నాట్యమండలి, 21 మంది గ్రామ రక్షక దళ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఇటీవల ములుగు జిల్లా పోలీసులు 20 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 12 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా మావోయిస్టులంతా అజ్ఞాతాన్ని వీడి జనజీవన ప్రవంతిలోకి రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం మావోయిస్టులకు ప్రోత్సాహక నగదు చెక్కులను ఎస్పీ అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) గోపతి నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, 141వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా, 81వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ (ఆపరేషన్స్) రవి పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు.. నాన్ బెయిలెబుల్ కేసులు : డీసీపీవో హెచ్చరికలు

**పెంచికల్ పేట్ :** బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బుర్ల మహేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చెడ్వాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు గ్రామాన్ని సందర్శించి బంధువులు, కుటుంబ సభ్యులు,కుల పెద్దలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల ఎదురయ్యే నష్టాలను, కేసుల ద్వారా ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల



జైలు శిక్ష ,లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నామని వెల్లడించారు. అంతేగాకుండా నాన్‌బెయిలెబుల్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు. 2030 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన వివరించారు. క్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లు దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 , 112 లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ రవళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసీనా, కానిస్టేబుల్ సురేష్, సాయిలత పాల్గొన్నారు.

# చిరువ్యాపారులపై కాంగ్రెస్ ప్రతాపం.. మండిపడ్డ దాస్యం వినయ్‌భాస్కర్

**హనుమకొండ చౌరస్తా, మే 30:** కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ కురిపిస్తూ, పేదలపై ప్రతాపం చూపుతోందని, కూరగాయలు అమ్మేవారి జీవితాలను కూల్చుతున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మండిపడ్డారు. హనుమకొండ రస్తా వద్ద ఉన్న చిరువ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని ఆయన శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బాధితులు 15 ఏండ్లుగా రస్తాలో చిన్నచిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని, ఇటీవల పోలీస్, మున్సిపల్ అధికారులు తమ పొట్ట కొట్టారని, వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతవయ్యారు. తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని, తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు. పిండి రమేష్ అనే చిరువ్యాపారి జీవితం ఆగమైందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్‌భాస్కర్‌కి తెలిపారు. మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. మరో మహిళ అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయామని ఆవేదన చెందారు. అనంతరం దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాల రాస్తే ఊరుకోమని, కార్మికులకు అండగా ఉద్యమిస్తామన్నారు. చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దన్నారు. రస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్టపరిహారం అందించాలని, రస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలని వినయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ కురిపిస్తూ, పేదలపై ప్రతాపం చూపుతోందని, కూరగాయలు అమ్మేవారి జీవితాలను కూల్చుతున్నారని బీఆర్ఎస్



హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మండిపడ్డారు. కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు, మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరువ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తున్నారని, వారి జీవితాల ను చిద్రం చేస్తున్నారని మండిపడ్డారు. 2014 చిరువ్యాపారుల చట్టం ఉన్నా చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని, చట్టాలపై అవగాహనలేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీజెండా వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం భార త రాష్ట్ర స మితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరువ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి పులి రజినీకాంత్, 4వ డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్‌కుమార్, 5వ డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, చింతాకుల ప్రభాకర్, పేర్ల మనోహర్‌రావు, ఖలీల్ ఉన్నారు.

# తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు"

**హైదరాబాద్** రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది. 30 నుంచి 40 కిలోమీట్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. జూన్ రెండో తేదీన రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన



తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. మరోవైపు వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిందని వాతావరణశాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే. బాలాసోర్‌కు 180కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన వాయుగుండం.. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య తీరం దాటనున్నదని తెలిపింది. ఈ వాయుగుండం తుపానుగా మారే అవకాశం కూడా ఉన్నదని హెచ్చరించింది

# పొలం దున్నుతూ అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ వ్యక్తి మృతి

**మల్లాపూర్ :** పొలం దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బావిలో పడి ఒకరు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం శివారులో పెద్దులు అనే ట్రాక్టర్ డ్రైవర్ వ్యవసాయ పొలంలో దున్నుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి బావిలోని నీటిలో మునిగి మృతి చెందాడు. సంఘటనా



స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీపీఐ మునుగోడు మండల కార్యదర్శిగా చాపల శీను

**మునుగోడు, మే 30 :** భారత కమ్యూనిస్టు పార్టీ మునుగోడు మండల 15వ మహాసభ సింగారం గ్రామంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మండలంలోని వివిధ సమస్యలపై చర్చించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన చాపల శ్రీను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజా రామచంద్రం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు చాపల శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు. తన ఎన్నికకు



సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన శాయశక్తులాకృషిచేస్తానని చాపలశీను తెలిపారు.

# పవర్‌లూమ్ కార్మికుడికి చేయూత

**నల్లగొండ రూరల్, మే 30 :** పవర్‌లూమ్ కార్మికుడు అనుమాల శ్రీనివాస్ బ్రతుకుదెరువు కోసం సిరిసిల్ల నుండి పద్మనగర్ నల్లగొండకు వచ్చాడు. ఇక్కడ కూడా పవర్‌లూమ్ కార్మికుడిగా పనిచేశాడు. కాగా పక్షవాతంతో అనారోగ్యం పాలయ్యాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాడు. ఇతనికి పక్షవాతంకు సంబంధించిన మందులు నల్లగొండ జిల్లా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ మూడు నెలలకు సరిపోను మందులు రూ.10,500 ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, ఉపాధ్యక్షుడు గంజి రామలింగం,



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు పున్న రమేశ్, వనం చంద్రశేఖర్, మూడా వేణు పాల్గొన్నారు.

# కంపచెట్లకు నిలయంగా క్రీడా ప్రాంగణాలు



**త్రిపురారం, మే 30 :** గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్న ఉద్ధేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు అవి అలంకార ప్రాయంగా మారి కంప చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు లేక, కంపచెట్లతో విలవిల్లాడిపోతున్నాయి. త్రిపురారం మండలంలోని బొర్రాయిపాలెం క్రీడా ప్రాంగణం దుస్థితి ఇదే విధంగా ఉంది. వీటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో వేసవికాలంలో యువత ఆటలు ఆడుకునేందుకు పొలాలను ఆశ్రయిస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు అణువుగా లేకపోవడంతో యువత పొలం గట్లపైన ఆటలాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్న ఉద్ధేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు అవి అలంకార ప్రాయంగా మారి కంప చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఉన్న అన్ని క్రీడా ప్రాంగణాలను పరిశుభ్రం చేసి యువత ఆటలాడుకునేందుకు వీలుగా వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. గ్రామాల్లోనూ ఆరోగ్య స్పృహ పెరిగినందున క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రం చేసి వాకింగ్ ట్రాక్, కబడ్డీ, లాంగ్‌జంప్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రజలు, యువత కోరుతున్నారు.

# మారువేషంలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్



**అనంతపురం : 30:**అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రజల సమస్య లను తెలుసుకునేందుకు మారువేషంలో జిల్లాలో పర్యటించారు మారువేషంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు సామాన్యుడిలా ఆసుపత్రిలో కలియతిరుగుతూ రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముఖానికి మాస్క్ మెడలో టవల్ కప్పుకుని ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రి బయట చెప్పులు విడిచి వెళ్లి మరీ రోగులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు

# కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగా31 తేదీ పింఛన్ల కార్యక్రమాలు



**అనంతపురం 30:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రేపు ఆంధ్రప్రదేశ్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా తేది.31.05. 2025 శనివారం ఉదయం 6:30 గంటలకు కుందుర్పి మండలం యర్రగుంట గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పంపిణీ చేస్తారని అనంతరం ఉదయం 10.00 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొంటారని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కూడా హాజరై కవరేజ్ చేయవలదినదిగా మనవి చేశారు

# వచ్చే నెల 1వ తేదీన రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ.. సమయం ఇదే..!

**65 సంవత్సరాల దాటిన వారికి ఇంటి వద్దకే రేషన్**



**అనంతపురం 30** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని వచ్చే నెల(జూన్) 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా చేయనుంది. ఈ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.గతంలో ఎండీయూ వాహనం ఎప్పుడు వస్తుందో వెళుతుందో తెలియని దుస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉందని ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.65 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేశామని వారికి 1 నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొందవచ్చని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ లో డీలర్ వివరాలు ఫోటోలతో సహా వస్తాయన్నారు. సరుకు ఎంత వచ్చింది. కార్డుదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు, రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.

# అనంతపురంలో యాక్టరోఫైట్ ఇన్ఫోటెక్ కార్యాలయం ప్రారంభించిన జనసేన జిల్లా అధ్యక్షుడు అహుడా చైర్మన్ టి సి వరుణ్





**అనంతపురం 30** అనంతపురం జిల్లా కేంద్రంలో యాక్టరో ఇ న్ఫో టేక్ ఫైట్ కార్యాలయాన్ని జనసేన జిల్లా అధ్యక్షుడు అహుడ చైర్మన్ టీ సి వరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూల్యాబ్ ట్యాబ్ ద్వారా వెబ్సైట్ లాంచ్ అనంతపురము యువతలో సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించాలని మెట్రో నగరాల తరహాలో అనంతపురంలో సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ముదు వాహం.సంస్థ ప్రతినిధులకు అభినందనలు అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు టి.సి.వరుణ్ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ లు సాకే పవన్ కుమార్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ నాయకులు చైతన్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతులలో అసంబద్ధ విధానాలను తొలగించాలి

**వర్గీకరణ జి.ఒ.ప్రకారమే పదోన్నతులు కల్పించాలి**



**కర్నూలు జిల్లా** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖలో చేపడుతున్న పదోన్నతులలో ఉమ్మడి రిజర్వేషన్ 15% శాతం ను అనుసరించి పదోన్నతులు కల్పించడం వలన వర్గీకరణ ఫలాలు అందడం లేదు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ గారి త్యాగం తో ముప్పై సంవత్సరాలు పోరాడి సాధించుకున్న వర్గీకరణ ప్రకారమే పదోన్నతులు కల్పించాలి. ఉమ్మడి రిజర్వేషన్ ప్రకారం adequacy చూపి గ్రూప్-2 ( మాదిగ మరియు మాదిగ ఉపకులాలు) లకు అన్యాయం చేయడం తగదని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వర్గీకరణ ప్రకారమే పదోన్నతులు కల్పించాలని,అలాగే G.O.NO. 342 ప్రకారం స్టడీ లీవ్ లో ఉన్న ఉపాధ్యాయుల యొక్క స్థానాలను ప్రస్తుతం జరుగుతున్న బదీలో ఖాళీలుగా చూపరాదని. దీనివలన యస్.సి.,యస్.టి. ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులకు భంగం కలిగిం చడం జరుగుతుందని.ఈ సమస్యల యం.ఆర్.పి.యస్. అప్రమత్తంగా ఉంటు, యం.ఆర్.పి. యస్.అధినేత మంద కృష్ణ గారి దృష్టి కి మరియు మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర , జాతీయ నాయకుల దృష్టి కి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.-జి. ఆనంద్ చైతన్య మాదిగ ఎమ్మార్పీఎస్‌రాష్ట్రనాయకులు.ఎమ్మిగనూరునియోజకవర్గం కర్నూలు జిల్లా.సెల్:9985259928

# పొగాకు దురలవాట్లతో పొగసూరుతున్న బతుకులు

**(31 మే "ప్రపంచ పొగాకు రహిత దినం" లేదా "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం" సందర్భంగా)**

సిగరెట్లు, బీడీలు, పైపులు, గుట్కాలు, నసెం పొడులు, జర్దా, ఖైనీ, స్మోక్‌లెస్ టొబాకో లాంటి పలు రకాలైన పొగాకు ఉత్పత్తు లు పలు ఆకర్షణీయ రూపాల్లో మనల్ని వశపరుచుకునే విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటికి తోడుగా పొగరాయుళ్లతో తిరిగే స్నేహితులు, బంధువులు కూడా సెకండ్ హాండ్ స్మోకర్స్‌గా తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. అవగాహనలేమి లేదా తెలిసి కూడా పొగాకు ఉత్పత్తుల వాడకంతో నిండు ప్రాణాలు ప్రమాదంలో పడడం, చివరికి వైద్య ఖర్చులకు కుటుంబాలు బజారున పడడం, ప్రాణాలు కూడా పోవడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా పొగాకు దురలవాటుతో సాలీనా 8.7 మిలియన్ల ప్రాణాలు పోతున్నాయని, అనేక మిలియన్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని గణాంక వివరాలు స్పష్టం చేస్తున్నాయి. పొగాకు రహిత సమాజ స్థాపన జరగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేయడం సముచితంగా ఉన్నది.

**పొగాకు పరిశ్రమల అనైతిక ప్రచార విష వలయంలో పడొద్దు:**

1988లో ఐరాస – డబ్ల్యూహెచ్‌ఓ చొరవతో పొగాకు దురల వాటు దుష్ప్రభావాలను సామాన్య ప్రజలకు అవగాహన పర్చడంలో పాటు ఆ ఉత్పత్తుల మాయ వలలో పడకుండా హెచ్చరించడానికి ప్రతి ఏట 31 మే రోజున "ప్రపంచ పొగాకు రహిత దినం (వరల్డ్ నో టొబాకో డే)" లేదా "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం( ప్రపంచ ఆంటీ–టొబాకో డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్ (పొగాకు కంపెనీల విజ్ఞప్తుల గుట్టు విప్పడం)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పొగాకు ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలు వాడే ప్రమాదకర సువాసనలను వెదజల్లే పదార్థాలను వాడడం, మార్కెటింగ్ విధానాల్లో అనైతిక పద్ధతులు వాడడం, ఆకర్షణీయ ప్యాకేజీలను వాడడం, ప్రముఖులతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, ప్రమాదకర ఇతర పదార్థాలను వాడడం లాంటి పోకడలను వ్యతిరేకించడం జరుగుతున్నది. పొగాకు పరిశ్రమలు గుప్పించే ప్రకటనల విషవలయంలో చిక్కి 37 మిలియన్ల 13 – 15 ఏండ్ల పిల్లలు కూడా సతమతం అవుతున్నారు. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల పరిశ్రమలు దాదాపు 16,000 రకాల సువాసన కలిగిన రసాయన పదార్థాలను కలుపుతున్నట్లు తెలుస్తున్నది.

**భారతంలో పొగాకు ఉత్పత్తుల వాడకం - దుష్ప్రభావాలు:**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.3 బిలియన్ల ప్రజలు పొగాకు ఉత్పత్తుల దురలవాటుకు లోనైనారని, భారత్‌లో 15 ఏండ్ల పైబడిన 253 మిలియన్ల ప్రజలు (పురుషులు, మహిళలు) దురలవాటు గుప్పిట్లో చిక్కిపోయారని తెలుస్తున్నది. ప్రపంచ దేశాల్లో పొగాకు ఉత్పత్తులు వాడడంలో రెండవ స్థానంలో నిలుస్తున్న భారత్‌లో సెకండ్ హాండ్ స్మోకింగ్ కూడా అధికంగా ఉందని హెచ్చరిస్తున్నారు. పొగాకు దురలవాటు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే 80 శాతం వరకు ఉందని గమనించాలి. భారత్‌లో అత్యంత ప్రమాదకర ప్రజారోగ్య సమస్యల్లో పొగాకు దురలవాటు 5వ స్థానాన్ని ఆక్రమించింది. పొగాకు దురలవాటుతో 18 శాతం హృద్రోగ మరణాలు, 14 శాతం స్ట్రోక్‌లతో మరణాలు, 60 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్స్ మరణాలు నమోదు అవుతున్నాయి. పొగాకు వాడినపుడు విడుదల చేయబడే పొగలో వేల కొద్ది రసాయనాలు, 70 వరకు ప్రమాదకర రసాయనాలు విడుదల అవుతున్నాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటు దీర్ఘకాలం కొనసాగితే ఊపిరితిత్తులు, నోరు, గొంతు, కాలేయం, మూత్ర పిండాలు, క్లోమం, గర్భాశయ, పెద్ద ప్రేగు క్యాన్సర్లకు దారి తీయడంతో పాటు ప్రాణాలను సహితం కోల్పోవడం జరుగుతోంది. పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఊపిరితిత్తులు, గుండె, మధుమేహం, టిబీ, కంటి జబ్బులు, స్ట్రోక్ లాంటి ప్రమాదకర వ్యాధులు కలుగుతాయని తెలుసుకోవాలి. గర్భవతులు పొగాకు వాడితే పిల్లల్లో తక్కువ బరువు, ముందస్తు ప్రసవాలు, శిశు అభివృద్ధి మందగించడం కూడా జరుగుతాయి. పొగాకులో ఉన్న నికోటిన్ ప్రభావంతో ప్రాణాంతక పరిస్థితులు వస్తాయి. పొగాకు ఉత్పత్తుల దురలవాటును తగ్గించడానికి తగు నియమనిబంధనలు, ప్రమాదరక సువాసనలు ఇచ్చే పదార్థాల వినియోగాన్ని నిషేధించడం, నికోటిన్ ఉత్పత్తులను వాడకపోవడం లాంటి చర్యలను తీసుకోవాలని ప్రపంచ దేశాలకు డబ్ల్యూహెచ్‌ఓ సూచిస్తున్నది. పొగాకు ఉత్పత్తుల అనైతిక మార్కెటింగ్ సరళిని అడ్డుకోవడం, పన్నులను పెంచడం, పొగ రహిత వాతావరణాన్ని నెలకొల్పడం నిరంతరం జరగాలి. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పౌర సమాజం సమైక్యంగా కలిసి పోరాడితే పొగాకు రహిత సమాజ స్థాపన సుసాధ్యమని తెలుసుకోవాలి. ఆరోగ్యంగా జీవించడం ఓ మానవ హక్కు అని తెలుసుకొని, పొగాకు దురలవాట్లకు దూరం, సంపూర్ణ ఆరోగ్యకర సమాజానికి దగ్గరగా జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, పొగాకు రహిత సమాజాన్ని స్థాపించుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సిఐటియు 55 వ ఆవిర్భావన దినోత్సవం ఘనంగా నిర్వహించిన మున్సిపల్ కార్మికులు హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు





**అనంతపురం 30:**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1970 లో కార్మికులను ఎట్టి చాకిరి చేయిస్తూ అణిచివేతకు గురి చేస్తూ చాలీచాలని జీతాలు చెల్లి 18 గంటల పని విధానాలతో కార్మికులను బానిసలుగా చేస్తున్న క్రమంలో కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకున్న రోజు 1970 మే 30 తేది న ఏర్పాటు అయినటు వంటి సిఐటియు ఎర్ర జెండాని ఆవిర్భావన కొనసాగించు కుంటున్న కార్మికులు ఐక్యత పోరాటంతోనే కార్మికుల హక్కులు నెరవేరుతాయని బానిస బతుకుల నుంచి విముక్తి కోసం నిలిసి న ఎర్ర జెండాగా అమర వీరుల త్యాగాలని స్మరించుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తో కార్మికుల హక్కుల కోసం అలుపెర గని పోరాటాలు చేస్తున్న కార్మిక వర్గాన్ని ఐక్యత పోరాటంగా నడపాలని మనిషికి చావు ఉంటుంది కానీ ఎర్ర జెండాకి చావు లేదు కార్మికుల హక్కుల కోసం ప్రతి కార్మికుడు కార్మికురాలలో అనుక్షణం పుట్టే జెండా ఎర్ర జెండా అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ఎట్టి చాకిరి నుంచి బానిసత్వం నుంచి కార్మిక వర్గ విముక్తి కావాలి అంటే ఐక్యత పోరాటంతోనే సాధ్యమవుతుందని అది ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ సిఐటియు పట్టణ కార్యదర్శులు ముత్తుజ వెంకటనారాయణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ సాకే తిరుమలేష్ కమిటీ సభ్యులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తాం డి వై ఎఫ్ ఐ



**కర్నూలు జిల్లా** మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ హెచ్చరించారు.గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ డిఈ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఆ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు.అనేకసార్లు వినతి పత్రాలు అందజేసి న ప్రజాప్రతినిధులకు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయడం లో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలు నుండి తాగునీటితో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కూటమి ప్రభు త్వానికి ఓట్లు వేయడం ద్వారా మా సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది అని, శాసనసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఓట్లు వేశారని తెలియచేశారు.ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తవుతున్న ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఉల్చాల గ్రామంలో పది రోజులు 20 రోజులు నెల రోజుల కొకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయకపోతే గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ సుపరిండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ధర్నా దగ్గరికి వచ్చిన డిఈ అమల ఏఈ రంగస్వామి గార్లు ఈరోజు సాయంత్రం లోగా చిన్న చిన్న సమస్యలు పరిష్కారం చేసి రేపటిలోగా నీళ్ల అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ గ్రామ కార్యదర్శి హరి కిషన్ రెడ్డి గ్రామ నాయకులు అంజి,రాము రఘువరన్ విశ్వనాథ్ గోవర్ధన్ హరి సాయి తదితరులు పాల్గొన్నారు

# ఏపీ విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయండి డిఆర్ఓ మలోలకు ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్ వినతులు



**అనంతపురం 30:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న 10 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయా లని కోరుతూ అనంతపురం ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యం లో కలెక్టర్ కార్యాలయంలో డి.రో.వో. మలోలా కు ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సరఫరా సంస్థలలో దాదాపు పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు పై పని భారం పడుతున్నది పనిభారం తో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు ప్రతి సంవత్సరం డిగ్రీ పట్టభద్రులై నిరు ద్యోగులుగా ఉద్యోగాల కోసం చాలా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయటం వలన ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పని భారం తగ్గించడంతో పాటు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి కావున విద్యుత్ శాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జెన్ కో లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 379 జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ 1761 జూనియర్ అకౌంట్ ఆఫీసర్ 33, జూనియర్ అసిస్టెంట్ 110 వీటితో పాటు సబ్ ఇంజనీర్ ఆఫీస్ సబార్డినేటర్ కలిపి దాదాపు 2500 పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ట్రాన్స్ కో లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 498, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ 47 , జూనియర్ అసిస్టెంట్ 114, జూనియర్ లైన్ మెన్ 1019, అసిస్టెంట్ 41, ఆఫీస్ సబార్డినేటర్ ఆఫీస్ అసిస్టెంట్ బి 187 ఇతర ఉద్యోగాలు కలిపి 2000పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు ఎస్ పి డి సి ఎల్ లోఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 181 జూనియర్ అకౌంటు ఆఫీసర్ 67, జూనియర్ అసిస్టెంట్ 739 జూనియర్ లైన్మ్యాన్ 1846 జూనియర్ లైన్మెన్ గ్రేడ్ 2 .182 వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్ లు కలిపి 3500 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. సీపీడీసీఎల్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 87 అసిస్టెంట్ 4 జూనియర్ అకౌంట్ ఆఫీసర్ 352 జూనియర్ లైన్మెన్ 1136 ఆఫీస్ సబార్డినేటర్ ఆఫీస్ అసిస్టెంట్ 13 వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్ లు కలిపి 2000పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఏపీడీసీఎల్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 158 జూనియర్ అకౌంట్ ఆఫీసర్ 55 జూనియర్ అసిస్టెంట్ 592 జూనియర్ లైన్ మెన్ 1517 ఆఫీస్ సబార్డినేటర్ ఆఫీస్ అసిస్టెంట్ 40 వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్ లు కలిపి 2500పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సరఫరా సంస్థలలో పైన తెలిపిన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్న ప్రాథమిక సమాచారం ఉందన్నారు.వాటిని భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ నాయకులు శ్రీనాథ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**యాడికి మే 30 :**యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో శనివారం ఏషియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ స్టేట్ కోఆర్డినేటర్ పి.శ్రీనుబాబు, జిల్లా ట్రైనర్ కె.రమేష్ బాబు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరిగిపో తున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్నంగా ఉండాలన్నారు.ఫోన్లో ఎవరైనా బ్యాం కు ఖాతాల వివరాలు లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. అదేవిధంగా ఫోన్ లేదా మెయిల్ ద్వారా వచ్చే వెబ్సైట్లను ఓపెన్ చేయవద్దన్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు మన ఫోన్లు, కంప్యూటర్లు హ్యాక్ చేసి డాటా మొత్తం సేకరిస్తారన్నారు. ప్రతిఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి, విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్, కుండా లక్ష్మీనారాయణ, సుధాకర్ .లింగం చంద్రశేఖర్,శివ కోటి మురళి, తిరుమలేశ్, %ఎ%. ప్రసాద్ %దీ%. రవి చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### కరెంట్ షాక్ తో యువకుడు మృతి దిక్కు తోచని స్థితిలో కుటుంబం

## కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్



**అనంతపురం 30** పుట్లూరు మండలం సాలివేముల గ్రామానికి చెందినటువంటి రాజ కుల్లాయప్ప (26)సం:అనే వ్యక్తి కరెంటు షాక్ గురి కావడం జరిగింది విషయం తెలుసుకున్న సిపిఎం పుట్లూరు మండల కార్యదర్శి సూరి కమిటీతో కలిసి రాజకుల్లాయప్ప పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేస్కారు ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూతను తోట పని బేల్దారి పని చేసుకుని జీవనం సాగించేవాడని ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి కూలి పనులకు పోతూ కుటుంబాన్ని పోషించేవాడని రాజ కుల్లాయప్ప తండ్రి గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడని చెల్లెలు వికలాంగురాలని రాజ కుల్లాయప్ప తల్లి ఏ పని చేయలేక ఇంటి వద్దనే ఉంటుందని రాజకుల్లాయప్ప ఒ క్కడే కుటుంబాన్ని పోషిస్తుండేవాడని కొడుకు చనిపోవడంతో కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లో ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూరి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘ కార్యదర్శి జి వెంకట చౌదరి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య కెవిపిఎస్ నాగభూషణ్ బి భాస్కర్ రెడ్డి జే పెద్దయ్య తదితరులు పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది

## ఈరోజు నియోజకవర్గంలోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే



**ఆదోని :** పట్టణంలో రెడ్డి భవనం నందు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం ఎ.గోనేహాళ్ గ్రామనికిలి చెందిన మల్లికార్జునబిరెడ్డిబిగారి కుమారుడు వివాహా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వాదించిన ఆలూరు MLA బుసినే విరుపాక్షి గారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి మాల్లికార్జునాబిరెడ్డిబిగారు, శ్రీదర్ రెడ్డి గారు సర్పంచ్ అనిల్ రెడ్డి గారు మండల కన్వీనర్, జడ్పీటీసీ, కో కన్వీనర్, వైస్ ఎంపీపీ, సర్పంచ్ లు,ఎంపీటీసీ, పార్టీ అనుబంధం సభ్యులు, సర్పంచ్, ఎంపిటిసి,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, BVR అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబం పాల్గొన్నారు

## ప్రతాప్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు



**అనంతపురం 30** నిన్నటి రోజున కనగానపల్లి మండలం చంద్రచెర్ల గ్రామ మలుపు వద్ద యాక్సిడెంట్ కు గురై మరణించిన ప్రతాప్ పార్థివ దేహానికి బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నివాళులర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపల్లి క్రాస్ వద్ద నుండి చంద్రచర్ల రోడ్డు వరకు గతంలో ఎంతోమంది ఎన్నో యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి డివైడర్ తొలగించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తక్షణమే ఈ యాక్సిడెంట్లు నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు 2025



**నంద్యాల:**రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు

## డివిజన్ల అభివృద్ధికి కృషి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- రూ.93 లక్షల యూజిడి పనులకు శంకుస్థాపన**



**పటాన్ చెరు** :జీహెచ్ ఎంసీ పరిధిలోని రామ చంద్రాపురం, భారతీనగర్, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పన కు ప్రణాళి కాబద్ధంగా నిధులు కేటాయిస్తు న్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, చైతన్య నగర్ కాలనీలలో 93 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ల పరిధిలో నూతన అంతర్గత రహదారులు, యుజిడీల నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు జిల్లా :** నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగిం చడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించు కోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయ న్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సచివాలయం ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు హెచ్చరిక



**అనంతపురం : 30:**అనంతపురం సచివాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగస్తులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎల్లన్న రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ని కలవడం జరిగింది. నాలుగు జిల్లాల పరిధిలో అనంతపూర్ కర్నూల్ కడప చిత్తూర్ పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగుల సమస్యల మీద మాట్లాడడం జరిగింది. సర్వేలు పేరుతో తీవ్ర వేధింపుల వల్ల ఉద్యోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నరు. ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు ప్రభుత్వం కల్పించిన రెస్ట్ అవర్స్ లో కూడా హౌస్ సర్వేలు ప్లాస్టిక్ రైడింగ్ లు ఆఫీస్ మీటింగ్ లు టెలికాన్ఫరెన్స్ లు వీడియో కాన్ఫరెన్స్ లు, పేరుతో రోజుకు 12 గంటలు బలవంతంగా బెదిరించి పని చేయించడం వల్ల గత 4 నెలలుగా తీవ్ర అనారోగ్య సమస్యలకు అవుతున్నారు, మహిళ ఉద్యోగులు నరకయాతన పడుతున్నారు. అనంతపురం కమిషనర్ బాలస్వామి సెలవు చీటీ ముఖానికి కొట్టి కలెక్టర్ నీ ఆడుకో పో అంటూ వేధింపులకు గురి చేస్తున్నాడని చాలామందికి ఈ యల్ శాలరీలు స్టడీ లీవులు ఇంక్రిమెంట్లు యన్ ఓ సి లు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న పట్టించుకోవడం లేదని సచివాలయం ఉద్యోగులకు ప్లాస్టిక్ రైడింగ్ పేరుతో రోజుకి 20,000 వసూలు చేయాలని టార్గెట్ రీచ్ కాలేనీ వాళ్ళకి శోకస్ నోటీసులు సస్పెండ్లు పేరుతో బెదిరించడం సమంజసం కాదు.అనంతపురం జిల్లా సచివాలయం ఉద్యోగులను కడప జిల్లాలో ప్రాపర్టీ టాక్స్ సర్వేలు రికవరీ కోసం అనంతపురం సచివాలయం ఉద్యోగులను వేయడం భావ్యం కాదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి మైనార్టీ సెల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీలపై దాడులు అమానుషం

**బీసీలపై దాడులు.. ఆగేది ఎప్పుడు.?**
**స్టేజి ఎక్కితే బీసీల పార్టీ స్టేజి దిగితే బీసీల పైనే దాడుల బాబు గారు..**
**వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్..**





**లిరాయచోటి మే 30:**ఆంధ్ర రాష్ట్రంలో బీసీలపై నిత్యం దాడులు బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పుకొని బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలపైనే దాడులు చేయడం అమానుషం అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. రాయచోటి జిల్లా పార్టీ కార్యాలయంలో శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ రాయచోటి సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం మాజీ ఎంపీటీసీ శివయ్య పై వారి భార్య వెంకట రవణమ్మ పై దాడి అమానుషం తెలుగుదేశం ప్రభుత్వం రావడానికి ముఖ్యం బీసీల ఓట్లు బీసీల ఓట్లతో గద్దెనెక్కి తిరిగి బీసీలపైనే దాడులు చేస్తున్నారు రాష్ట్ర మొత్తం మీద ఎక్కువ శాతం బీసీల పైన దాడులు జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడు గారు స్టేజి ఎక్కితే బీసీల పార్టీ అని చెప్పి వుదలగొడతారు స్టేజి దిగుతానే బీసీలపైనే దాడులు చేయిస్తారు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ శివయ్య వారే భార్య వెంకటరమణమ్మ పై దాడి చేయడం నీచమైన చర్య కోర్టులో ఉన్న భూమిపై నిర్మాణాలు చేపడుతున్నారని అడగడానికి వెళ్లిన శివయ్య వారి భార్యపై అక్కడున్న అల్లరి ముఖాలు దాడులు చేశారు పల్లెల్లో గ్రూపు రాజకీయాలు చేస్తూ ఒక వర్గాన్ని రెచ్చగొడుతూ దాడులు చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ నాయకు లు కక్షలు కార్పన్యాలు పెరిగి ఫ్యాక్షన్ కు దారి తీస్తాయి నాయ కుల మెప్పుల కోసం ప్రజలను రెచ్చగొట్టి వారి మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తు నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. మాజీ ఎంపీటీసీ శివయ్య వారి కుటుంబం మొదటి నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి విధేయులు అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పుడు నుంచి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడు పార్టీకి విధేయుడుగా పని చేసినందుకు తెలుగుదేశం పార్టీ వాళ్లు కక్ష పెంచుకొని శివయ్య వారి భార్య పైన దాడి చేయించారు. తెలుగుదేశం నాయకులు ఇకనైనా ఉన్నత విలువలతో రాజకీయాలు చేస్తే బాగా ఉంటుంది పేద ప్రజల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టి వర్గాలు తయారుచేసి రాజకీయాలు చేయడమనేది చాలా బాధాకరం నైతిక విలువలతో రాజకీయాలు చేస్తే చాలా బాగుంటుంది. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు 2009 నుంచి రాయచోటిని 2024 వరకు ప్రశాం తంగా ఉంచారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినలనుంచి రాయచోటి నియోజ కవర్గాన్ని ఏడాది కాలం నుంచి రచ్చలు రాగింత్రాలు గ్రూపు రాజకీయాలు రౌడీయిజాలు గుండాయిజాలు కబ్జాలు ఎక్కువైపోయాయి ఇకనైనా పోలీసు వారు ఒక పార్టీకి కొమ్ము కాయకన్నా న్యాయం వైపు నిలబడి ప్రజలకు న్యాయం చేయాలి శెట్టిపల్లి గ్రామం మాజీ ఎంపీటీసీ శివయ్య వారి భార్య వెంకట రవణమ్మ పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి శివయ్య కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు వారిని కోరుకుంటున్నాం అని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతి సిబ్యాల విజయభాస్కర్ కోరారు. మీడియా సమావేశంలో పాల్గొన్నవారు కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. వైఎస్సార్సీపీ నాయకులు గువ్వల బుచ్చిబాబు. అనిల్. సురేష్ కుమార్ రెడ్డి. పలువురు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కామెంట్స్



**కర్నూలు జిల్లా :** దేవాలయం భూములను కొల్ల గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చీకటి జీవోను తీసుకోస్తున్నారు. దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాము.న్యాయ పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నాము, ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తాం.రాష్ట్ర ప్రభుత్వానికి ఎండోమెంట్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎటువంటి హక్కు లేదు. దీనిపై ప్రతి ఒక్కరి స్పందించాలి. పొప్పులు, బెల్లం అని దేవాలయా భూములను పంచుకుంటే తాము ఊరుకోం.క్యాబినెట్ లో ఈ నిర్ణయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యతిరేకించాలి.దేవాలయం భూముల లీజ్, జీవో లపై కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం అయిన బిజెపి పార్టీ నేతలు స్పందించాలి.దేవుడి ద్రోహం చేసేందుకు చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తున్నాం న్యాయపోరాటం చేస్తాం.ప్రజలకు హామీలు అమలు చేయాలి, ఎన్టీఆర్ రామారావు ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచి మోసం చేస్తున్నారు.మహానాడులో జగన్ పై విమర్శలకు పరిమితమయ్యారు సూపర్ సిక్స్ హామీల ఊసే లేదు, ప్రభుత్వ భూములు అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారు ఎండోమెంట్ ల్యాండ్స్ టిడిపి నేతలకు ధారాదత్తం చేస్తున్నారు.సనాతన ధర్మం కాపాడే పవన్ కల్యాన్ ఎక్కడున్నాడో తెలియడం లేదు.హిందూ దేవాలయ భూములు కొట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదు..? హిందు ధార్మిక సంఘాలు అన్ని భూముల పరిరక్షణకు ముందుకు రావాలి..దేవాదాయ భూముల రక్షణకు వైసిపి న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంది.దేవాదాయ భూముల సవరణ బిల్లును పవన్ కళ్యాణ్ వ్యతిరేకించాలి

## నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు**
**- నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు**
**- లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి**





**పటాన్ చెరు :** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డీఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సడన్‌గా ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్.. ఎందుకంటే



**ముంబై:** టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్. హుటాహుటిన ఇంగ్లండ్ వెళ్లనున్నాడు. సోమవారం అతను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు రెడీ అవుతున్న సీనియర్ టీమిండియా క్రికెటర్.. ప్రిపరేషన్ కోసం ముందే వెళ్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపు ఆడిన కేఎల్ రాహుల్.. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో టూరు చేస్తున్న ఇండియా సీనియర్ల టెస్టు సిరీస్ కు ఎంపికైన అతను.. ప్రాక్టీసు కోసం ముందే ఇంగ్లండ్‌కు వెళ్లాలనుకుంటున్నాడు. దీని కోసం అతను బీసీసీఐ నుంచి పర్మిషన్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు టెస్టు మ్యాచ్ ఆడనున్నది. మే 30వ తేదీ నుంచి క్యాంటర్ బరీలో తొలి టెస్టు జరగనున్నది అయితే ఆ మ్యాచ్‌ను రాహుల్ అందుకోలేడు. కానీ రెండవ మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతి పొందిన కేఎల్ రాహుల్.. తొందరగా ఇంగ్లండ్ వెళ్లేందుకు రెడీ అయ్యాడు. సోమవారం ఇంగ్లండ్‌కు రాహుల్ వెళ్తున్నాడని, ఇండియా ఏ తరపున రెండో అనధికార టెస్టులో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. జూన్ 6వ తేదీన ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య రెండో అన్‌అఫీషియల్ టెస్టు ప్రారంభం కానున్నది. ఇక సీనియర్ మెన్స్ క్రికెట్ జట్టు జూన్ 13వ తేదీన ప్రాక్టీసు మ్యాచ్ ఆడనున్నది. 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జూన్ 20వ తేదీ నుంచి లీడ్స్‌లో ప్రారంభంకానున్నది.


# ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే నా భర్తకు విడాకులిస్తా







ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన ఉన్నారు. గురువారం మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో ఆర్సీబీ ఫ్యాన్స్ సందడి చేశారు. జట్టుకు మద్దతుగా పెద్ద ఎత్తున ప్లకార్డులను ప్రదర్శించారు. తమ అభిమాన క్రికెటర్‌కు ఛీరప్ ఇచ్చారు. ఈ క్రమంలో ఓ యువతి ప్రదర్శించిన ప్లకార్డ్ ఆసక్తికరంగా మారింది. ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు గెలవకపోతే తన భర్తకు విడాకులు ఇచ్చేస్తా అంటూ పేర్కొంది. 'ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే.. నా భర్తకు విడాకులు ఇస్తా' అంటూ ప్లకార్డును ప్రదర్శించింది. దానిపై 'కింగ్ కోహ్లీ' హ్యాష్‌ట్యాగ్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది.

# ఫైనల్లో ఆర్సీబీ గెలిస్తే పబ్లిక్ హాలిడే ప్రకటించాలి..
# సీఎం సిద్ధరామయ్యకు ఫ్యాన్స్ విజ్ఞప్తి





ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన జట్టు గెలుస్తుందన్న ధీమాతో ఉన్నారు.కు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. బెలగావి జిల్లాకు చెందిన శివానంద్ మల్లనావర్ ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. ఈసారి ఫైనల్లో బెంగళూరు జట్టు గెలిస్తే ఆ రోజును కర్ణాటక ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సీఎంను కోరారు. అంతేకాదు ప్రతి ఏటా ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలన్నారు. ఆర్సీబీ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర ు(ఆర్స ీ బీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో 2016 తర్వాత తొలిసారి ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బెంగళూరు జట్టు ఐపీఎల్ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. ఇంతకు ముందు 2009, 2011, 2016లో బెంగళూరు తుది పోరుకు అర్హత సాధించింది. అయితే, ఇప్పటివరకూ ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు.

# 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్‌ను కలిసిన ప్రధాని మోదీ




**పాట్నా:** వైభవ్ సూర్యవంశీ .. ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ 14 ఏళ్ల కుర్రాడు.. ఈ యేటి ఐపీఎల్‌లో సెంచరీ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఆ టీనేజర్‌ను ఇవాళ ప్రధాని మోదీ(%ూవీ వీశీఱఱ%) కలుసుకున్నారు. బీహార్ పర్యటనలో ఉన్న మోదీ.. పాట్నా విమానాశ్రయంలో వైభవ్‌ను మీట్ అయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశి వీర ప్రతాపం చూపించి కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టిన విషయం సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు. ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశి మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై అతను చెలరేగిన తీరు అద్వితీయం. తన స్ట్రోక్ ప్లేతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడతను.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ....




**సింగపూర్ :** సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 19-21, 21-16, 21-19తో ఏడోసీడ్ సాబర్ కర్యమన్, రెజా పాహ్లెవి(ఇండో నేషియా)పై అద్భుత విజయం సాధించింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్, చిరాగ్ పుంజుకుని పోటీలోకి వచ్చారు. కండ్లు చెదిరే స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించిన మన జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో సింగిల్స్‌లో ప్రణయ్ 16-21, 14-21తో పాపోవ్(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు 9-21, 21-18, 16-21తో చెన్ యుఫీ(చైనా) చేతిలో ఓడి నిష్క్రమించింది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్‌కపూర్, రుత్వికా శివానీ జంట పోరాటం ముగిసింది.

# బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..
# బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు



2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతల రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి ముంబై, మే 29: బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది. బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది. 25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి. బ్యాలెన్స్ షీట్ పెరుగుదల రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి. పసిడి నిల్వలు హైజంప్‌రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది. ఆర్బీఐ నివేదికలో కీలక అంశాలు..ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు. డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి. 311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.

# నూతన గనులను సాధించుకోవాలి

**కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, :** వచ్చే రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తం కావాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు అందుబాటులోకి తీసుకురావచ్చని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి కోలిండియా, సింగరేణి ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి సమీక్షలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతిని మెరుగుపరచాలని కోరారు. రహస్య పత్రాలను లీక్‌చేస్తే కఠిన చర్యలు సింగరేణి సంస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని బయటకు లీక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్) హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒక సర్క్యులర్ జారీచేశారు. కంపెనీ రహస్య పత్రాలు తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు ఉద్యోగులను, అధికారులను బెదిరిస్తున్నట్టు, ఒత్తిడికి గురిచేస్తున్నట్టు తెలుస్తున్నదని, అలాంటి వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా లెక చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

# పసిడి కొనుగోళ్లకు ధరల షాక్



2025-26లో 10 శాతం వరకు తగ్గనున్న డిమాండ్: ఇక్రా నివేదికలో వెల్లడి ముంబై, మే 29: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారం ధరలు 33 శాతం పెరగడం ఇందుకు కారణమని తెలిపింది. 2024-25లో కడ్డీల వినిమయం 17 శాతం, నాణేలు 25 శాతం చొప్పున పెరిగాయని పేర్కొంది. అంతర్జాతీయంగా మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూపు హెడ్ జితిన్ మక్కర్ తెలిపారు. ఈ ఏడాది కడ్డీలు, నాణేల డిమాండ్ 10 శాతం మించే అవకాశాలు లేదని ఆయనస్పష్టంచేశారు. రిటైల్ విస్తరణ, అసంఘటిత విభాగం అధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదంటున్న ఆయన.. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో డిమాండ్ తగ్గే అవకాశాలు లేవని స్పష్టంచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారు ఆభరణాల వినిమయం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది కూడా ఇదే తరహా పెరుగుదల ఉంటుందని పేర్కొంది. ధరలురికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెరిగే అవకాశాలు తక్కువే.. ప్రస్తుతం కొనసాగుతున్న బంగారం ధరలు ఈ ఏడాది ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలున్నాయని ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా ఏదైనా అనిశ్చిత పరిస్థితులు నెలకొంటే తప్ప ధరల్లో పెద్దగా మార్పులు ఉండవని తెలిపింది. రూ.500 తగ్గిన తులం ధర గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.500 దిగొచ్చింది. దీంతో పదిగ్రాముల విలువ రూ.99 వేల దిగువకు రూ.98,500కి పడిపోయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే స్థాయిలో తగ్గి రూ.98 వేలుగా నమోదైంది. కానీ, వెండి ధరలు యథాతథంగా ఉన్నాయి. కిలో వెండి రూ.1,00,000గా ఉన్నది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# భైరవం' సినిమా రివ్యూ.. ముగ్గురు హీరోలు హిట్ కొట్టారా?



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం, ప్రమోషనల్ కంటెంట్ సినిమా బజ్ ఇవ్వడంతో సినిమాపై హైప్ ఏర్పడింది. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. మరి తెలుగు ప్రేక్షకులుని ఎంతలా మెప్పించింది? గ్యాప్ తీసుకొని వచ్చిన ఈ ముగ్గురు హీరోల ఖాతాలో హిట్ పడిందా ? రివ్యూలో చూద్దాంకథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహితస్య) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్లై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.కథా విశ్లేషణ: ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని అయ్యాడు.చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం%ా% ఇవన్నీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.ఫస్ట్ మంచి కథనానికి బీజం వేస్తుంది. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టుకోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది.నటీనటులు నటన: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చారు. తెరపై వారి కెమిస్ట్రీ ఓ కొత్త ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ఒకరెక్కువ ఒకరు తక్కువ అని కాకుండా ముగ్గురూ పాత్రల్లో ఒదిగిపోయారు. బెల్లంకొండ యాక్షన్ లో ఆకట్టుకున్నాడు. పూనకాలు ఎలివేషన్లు మాస్ ని మెప్పించేలా వున్నాయి. మనోజ్ పవర్ ఫుల్ గా కనిపించాడు. తన ప్రజెన్స్, డైలాగ్ చెప్పే తీరు కమర్షియల్ సినిమాకి పర్ఫెక్ట్. నారా రోహిత్ తన పరిణతి చూపించాడు. తన పాత్రలో ఒదిగిపోయాడు. లవ్ స్టోరీలు ఈ కథలో సింక్ అవ్వలేదు. అతిథి శంకర్, ఆనంది, దివ్యా పిళ్లై పాత్రలు చెప్పుకునేలా లేవు. వెన్నెల కిషోర్ నవ్వించలేపోయాడు. జయసుధ ఎప్పటిలానే హుందాగా కనిపించారు. మిగతా నటులు పరిధిమేర కనిపించారు.టెక్నికల్ గా: టెక్నికల్ గా సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ఫ్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంటర్టైనర్ ని ఇవ్వగలిగాడు.ప్లస్ పాయింట్స్ కథ నేపథ్యం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటన మాస్ యాక్షన్, నిర్మాణ విలువలు మైనస్ పాయింట్స్ కొత్తదనం లేని కథనం ఫోర్స్ గా అనిపించే కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్

రేటింగ్: 3/5

# విజయ్ దేవరకొండకు 'కాంతారావు స్మారక పురస్కారం.. స్పందించిన నటుడు



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు."గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను".అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకోచ్చాడు.

# శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్




ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. వేకువజామున ఆలయానికి చేరుకున్న శ్రీకాంత్ కుటుంబానికి ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు ఆలయానికి సమీపంలో ఉన్న రాఘవేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. అనంతరం, శ్రీ సోమస్కంద మూర్తి సమేత జ్ఞాన ప్రసూనాంబికాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం, మృత్యుంజయ స్వామి సన్నిధిలో వేద పండితులు శ్రీకాంత్ కుటుంబానికి వేద ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదాలను కూడా బహూకరించారు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి.

# జార్జియాలో 'అఖండ 2'.. షూటింగ్



నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది.బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు.గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఓవర్సీస్‌లో తేలిపోయిన 'హరి హర వీర మల్లు' ప్రీ-సేల్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరి హర వీర మల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 12, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ఇతర నటీనటులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎమ్.ఎమ్. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభమయిన విషయం తెలిసిందే. అయితే, తాజా నివేదికల ప్రకారం, ఈ చిత్రం ప్రస్తుతం 94,000 డాలర్ల (సుమారు ?78 లక్షలకు పైగా) ప్రీ-సేల్స్ వసూలు చేసినట్లు తెలుస్తోంది.అయితే, సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, 'హరి హర వీర మల్లు' ప్రస్తుత అడ్వాన్స్ బుకింగ్‌లు పెద్ద స్టార్ హీరోల సినిమాలతో పోలిస్తే కొంత నెమ్మదిగా ఉన్నాయని తెలుస్తోంది. సాధారణంగా, తెలుగు సూపర్ స్టార్ల సినిమాలు ప్రీమియర్లకు 10-12 రోజుల ముందు నుంచే 250 నుండి %వి%500 వరకు ప్రీ-సేల్స్ వసూలు చేస్తాయి'పుష్ప 2', 'కల్కి 2898 ' వంటి భారీ ప్రాజెక్టులతో పోలిస్తే, ఈ సినిమాకు పెద్దగా ప్రీ-రిలీజ్ హైప్ లేకపోవడం దీనికి ఒక కారణం కావచ్చని అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, విడుదల తేదీ దగ్గర పడే కొద్దీ, ముఖ్యంగా థియేట్రికల్ ట్రైలర్ విడుదలైన తర్వాత బుకింగ్‌లు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉందని చిత్ర పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్



మిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ (%ఖుమిుశ్రీ ఝుయిఅ%) చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ (%ఖుఅఖుఝు%) భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు (%జూబఎశ్రీఅష ఖజూశీశ్రీశీ-స్త్రఎ%) చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.ఇంతకీ ఏం జరిగిందంటే..?కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు.

# వినాయక చవితికి 'మాస్ జాతర'



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా ఆగస్ట్ 27న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు స్పందన లభిస్తున్నదని,వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులు కలబోసిన పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్,దర్శకత్వం: భాను భోగవరపు.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే.. స్పందించిన నటి



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ వార్తలపై స్పందించింది రాధికా ఆప్టే. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదని రాధికా ఆప్టే సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయని వెల్లడించారు.దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం.

# గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు శ్రీకారం



ఉత్తమ చిత్రం 'కల్కి 2898ఏడీ' ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ప్రతిభావంతులైన సినీ కళాకారులను ప్రోత్సహిస్తూ 1964లో నెలకొల్పిన నంది అవార్డుల స్థానంలో ప్రజా కళాకారుడు గద్దర్ పేరిట 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు'లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన విషయం విదితమే. గురువారం హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ కార్యాలయంలో 2024వ సంవత్సరానికి సంబంధించిన ఫిల్మ్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో జ్యూరీ చైర్మన్ జయసుధ అవార్డుల వివరాలను వెల్లడించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు రాగా, వాటిని నిష్పక్షపాతంగా పరిశీలించిన అనంతరం విజేతల పేర్లను ప్రకటించడం జరిగిందని జ్యూరీ చైర్మన్ జయసుధ తెలిపారు. 2014 నుంచి 2023 వరకు ప్రకటించాల్సిన ఉత్తమ చిత్రాల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దిల్ రాజు పేర్కొన్నారు.తొలిసారిగా ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని గెలుచుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్, మా నిర్మాతలు, పుష్ప టీమ్ మొత్తానికి చెందుతుంది. ఈ పురస్కారాన్ని నా అభిమానులకు అంకితమిస్తున్నా. మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలే నాలో స్ఫూర్తినింపుతున్నాయప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన ప్రతిష్టాత్మక పానిండియా చిత్రం 'కల్కి 2898ఏడీ' ప్రథమ ఉత్తమ చిత్రంగా ఎంపిక కాగా, రూరల్ తెలంగాణ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన 'పొట్టేల్' ద్వితీయ ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యింది. దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మించిన 'లక్కీభాస్కర్' తృతీయ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఇక ఉత్తమ నటుడిగా 'పుష్ప 2' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఎంపిక కాగా, ఉత్తమ నటి అవార్డును '35 చిన్న కథకాదు' చిత్రానికి గాను నివేదా థామస్ గెలుచుకున్నారు. దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), అనన్య నాగళ్ల (పొట్టేల్), దర్శకులు సుజిత్, సందీప్ (క) ,ప్రశాంత్‌రెడ్డి, రాజేష్ కల్లేపల్లి (రాజు యాదవ్), ఫరియా అబ్దుల్లా ('మత్తు వదలరా 2'లోని 'ర్యాప్' సాంగ్‌కి) స్పెషల్ జ్యూరీ అవార్డులను గెలుచుకున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861